# వరదల నివారణపై హైడ్రా ఫోకస్

**-ఓఆర్ఆర్ వరకు హైడ్రలాజికల్ సర్వే**
**-వరద నీటి కాలువలు, నాలాలపై దృష్టి**
**-భవిష్యత్‌లో విపత్తులు జరగకుండా చర్యలు**



**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** సర్కారు ఆస్తులను పరిరక్షించేందుకు హైడ్రాను ఏర్పాటు చేసిన ప్రభుత్వం సిటీపై మరో హైడ్రోలాజికల్ సర్వే నిర్వహించేందుకు సిద్ధమైంది. ఔటర్ రింగ్ రోడ్డు వరకు విపత్తుల నివారణ, నిర్వహణపై ఫోకస్ పెట్టింది. ప్రభుత్వ భూములు, రహదారులు, చెరువులు, కుంటల పరిరక్షణతోపాటు ఆక్రమణలను తొలగించడమే కాకుండా విపత్తుల నిర్వహణలోనూ హైడ్రా ముందుంటుందని ప్రస్తావించిన విధంగానే ఔటర్ వరకున్న వివిధ ప్రాంతాల్లో విపత్తుల నిర్వహణ, నివారణపై హైడ్రా ఫోకస్ చేసినట్లు తెలిసింది. జీహెచ్ఎంసీని ఔటర్ వరకు విస్తరించాలన్న సర్కారు ప్రతిపాదన మేరకు ఔటర్ వరకున్న నీటి వనరులు, హైడ్రాలిక్ ఫీచర్స్ పై సర్వే చేయాలని హైడ్రా నిర్ణయించినట్లు తెలుస్తుంది. ఈ సర్వేకు ఈ వర్షాకాలమే చాలా అనుకూలమని ఓమోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసినపుడు వరద నీరు ప్రవహించి ఎక్కడెక్కడ వర్షపు నీరు ఆగుతుంది? వాటర్ స్టాగినేషన్ ఎక్కడెక్కడ జరుగుతుంది? అందుకు కారణాలను గుర్తించేందుకు సులువుగా ఉంటుందని భావించి సర్వే నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం. హైడ్రా సేకరించే ఈ హైడ్రోలాజికల్ సర్వే డేటా మున్ముందు జీహెచ్ఎంసీ పరిధిని పెంచిన తర్వాత నీటి వనరుల నిర్వహణ, మానిటరింగ్, ప్లానింగ్ కోసం ఉపయోగపడుతుందని హైడ్రా భావిస్తుంది. గతంలో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(ఎంసీహెచ్) పరిధిలో భారీ వరదలతో నగరమంతా అతలాకుతలమైన సంఘటనలు ఉన్నాయి. ఎంసీహెచ్ నుంచి జీహెచ్ఎంసీగా మారిన తర్వాత 2012, 2016, 2020లో భారీ వర్షాలు, వరదలతో నగరమంతా నీటమునిగినపుడల్లా వరదర నివారణను ప్రస్తావించే జీహెచ్ఎంసీ ఇప్పటి వరకు కిర్లోస్కర్ కమిటీ చేసిన సిఫార్సుల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదు. ఆతర్వాత వయోస్ సర్వే కూడా నిర్వహించగా, వర్షాకాలం ప్రాణ నష్టం తగ్గించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలన్న అంశంపై జెఎన్టీయూసీ ప్రొఫెసర్ పాండురంగరావు నిర్వహించిన సర్వే ప్రకారం వర్షాకాలానికి ముందే శిథిల భవనాలను గుర్తించి, వాటిని పటిష్ట పర్చే చర్యలు చేపట్టడం, పటిష్ట చర్యలు చేపట్టేందుకు అనుకూలంగా లేని వాటిని గుర్తించి నేలమట్టం చేసే చర్యలను జీహెచ్ఎంసీ అడపాదడపాగా అమలు చేస్తుంది. ఇపుడు సర్కారు జీహెచ్ఎంసీ పరిధిని విస్తరించాలన్న నిర్ణయం తీసుకోవటంతో హైడ్రా నిర్వహించనున్న హైడ్రోలాజికల్ సర్వే నాలుగో సర్వే. ఔటర్ పరిధిలో జీహెచ్ఎంసీ తోపాటు 27మున్సిపాటీలు ఉన్నాయి. ఈ మొత్తం పరిధి సుమారు 2వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది. ఈ ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ పరిధిలో మాత్రమే స్టాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్లాన్(ఎస్ఎన్డీపీ)లో భాగంగానే వరద నివారణ చర్యలు చేపట్టారు. ఇలాంటి చర్యలను మిగిలిన 27 మున్సిపాలిటీల్లో ఏరకంగా చేపట్టాలి అన్న అంశంపై హైడ్రా సర్వేలో భాగం గా అధ్యయనం చేయనున్నట్లు సమాచారం. ఇం దుకు గాను హైడ్రా 27 మున్సిపాలిటీల పరిధిలో ఉన్న నీటి వనరులు, చెరువులు, కుంటలు, నాలా లు, వరదనీటి కాలువల వ్యవస్థ ఎలా ఉంది? ఎక్కడెక్కడ చెరువులు ఉన్నాయి? నాలాలు ఉండేవి? ప్రస్తుతం వాటి పరిస్థితి ఎలా ఉంది? ఈ మేరకు కబ్జాలకు గురయ్యాయి? ఇపుడు వాటి కి కబ్జాల నుంచి విముక్తి కల్గించే పరిస్థితులున్నా యా? వాటిని గుర్తించి భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడే విధంగా విస్తరించుకోవచ్చా? అన్న అంశాలే ప్రధానంగా సర్వే కొనసాగనున్నట్లు తెలు స్తుంది. ఇందుకు హైడ్రా ఆధునాతన టెక్నాలజితో సర్వే చేయనుంది. గూగుల్ మ్యాప్స్, సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సీ) సంస్థల సాయంతో శాటిలైట్ ఇమేజింగ్ విధానంలో గుర్తించేందుకు హైడ్రా సిద్ధమైనట్లు తెలుస్తుంది.

# నాలాల పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**-అధికారులకు జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ఆదేశం**

**హైదరాబాద్, మే 30,ప్రభాతవార్త:** వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా నాలా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిహెచ్ ఎంసి కమీషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం చార్మినార్ జోన్ సంతోష్ నగర్ సర్కిల్ లో నాలా పనులు యాకుత్ పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్, ఎమ్మెల్సీ మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫ్ఫెండీ లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మోలానాకా చిల్ల, గంగానగర్ నాలాలను కమిషనర్ పరిశీలించారు. మోలానాకా చిల్ల, గంగానగర్ నాలాల వలన పలు కాలనీ ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ కమీషనర్‌కు వివరించారు. గంగానగర్ నాలా మరమ్మత్తు పనులు కొనసాగుతున్నాయని, ఇప్పటి వరకు 70 శాతం పనులు పూర్తయ్యాయని ప్రాజెక్టు ఈఈ బి.ఎల్.శ్రీనివాస్ కమిషనర్ కు వివరించారు. మిగిలిన 30 శాతం పనులు తొందరగా పూర్తి చేయాలని కమిషనర్ ప్రాజెక్టు అధికారిని ఆదేశించారు. గంగానగర్ నాలాకు ఇరువైపులా జలమండలి పైప్ లైన్ సమాంతరంగా ఉన్నందున జిహెచ్ ఎంసి మెయింటెనెన్స్ ఇంజనీరింగ్ వింగ్, జల మండలి అధికారులు కలిసి క్లీన్ చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జహంగీర్ నగర్ కాలనీ నుండి మోలానా కా చిల్ల నాలా వరకు డ్రైనేజీ కాలువ నిర్మాణం ఆవశ్యకత కార్పొరేట్ కమీషనర్‌కు వివరించగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.కమీషనర్ వెంట జలమండలి ఎం.డి అశోక్ రెడ్డి, జోనల్ కమిషనర్ వెంకన్న, జోనల్ ఎస్.ఈ మహేశ్వర రెడ్డి, ప్రాజెక్టు ఈఈ బి.ఎల్ శ్రీనివాస్, డిప్యూటీ కమీషనర్ మంగతాయారు, పత్తర్‌గట్టి కార్పొరేటర్ సోహెల్ మహమూద్ ఖాద్రీ, డబీర్ పుర కార్పొరేటర్ అలందార్ హుస్సేన్ ఖాన్, రెయిన్ బజార్ కార్పొరేటర్ వాసా ఉద్దీన్, సంతోష్ నగర్ కార్పొరేషన్ ముజఫర్ హుస్సేన్, తలాబ్ చంచలం డాక్టర్ సమీనా బేగం, మొఘల్ పుర కార్పొరేటర్ నస్రీన్ సుల్తానా, కుర్మగూడ కార్పొరేషన్ షఫత్ అలీ తదితరులు పాల్గొన్నారు.



ఎంఐఎం ఎమ్మెల్యేతో కలిసి నాలా పనులను పరిశీలిస్తున్న కమిషనర్ ఆర్.వి కర్ణన్

# సైబర్ క్రైంకు టెక్నాలజీయే 'వైరస్'!

**- పెరుగుతుండడంతో కొత్త విధివిధానాలు**
**- రూ.లక్షలోపు ఆన్‌లైన్ మోసాలకు పోలీస్‌స్టేషన్‌లోనే ఫిర్యాదు**
**- రికవరీకి సరైన ప్లాన్‌లు**



**హైదరాబాద్,మే30, ప్రభాతవార్త:** ఏరోజుకారోజు కొత్త ప్లాన్లతో ఆన్‌లైన్ ఖాతాదారులను బురిడికొట్టించి అందినకాడికి దోచుకుంటున్నారు సైబర్ నేరస్తులు. ఏదో రకమైన వేషంలో నమ్మిస్తూ అప్పనంగా క్షణాల్లో బదిలీ చేయించుకుంటున్నారు. ఏళ్లుగా కొనసాగుతున్న ఆపే నాథుడే లేరా అని అమాయకులు గగ్గోలు పెడుతున్నారు. ఆన్‌లైన్ వినియోగంపై చాలా పట్టుండాలి. అంతోఇంతా ఉంటే ఎక్కడో ఒక చోట తప్పటడుగు వేయక ఉండలేరు. ఎంత అప్రమత్తంగా ఉన్న అదే మోసం చేస్తుంది. మంచి,చెడు తెలుసుకోలేకనే నష్టపోతున్నారని పోలీసులు పేర్కొంటున్నారు. గతంకంటే మరింత అధికంగా కావడంతోనే అడ్డుకట్టకు సరైన ప్రణాళిక రూపొందించారు. నగరంలో ఒకేఒక ప్రత్యేక సైబర్ క్రైం పోలీస్‌స్టేషన్, సిబ్బంది లేక నేర స్తులు తప్పించుకోగలిగారు. డీసీపీ స్థాయిలో జోన్లవారీగా ఏడు సైబర్ క్రైం విభాగాలను కొత్తగా ప్రారంభించారు. ఇకపై ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే, తక్షణ కేసు నమోదు, ఆపై వేగవంతంగా విచారణ, రికవరీ ఉండేవిధంగా విధానాలను అమలుచేయనున్నారు. సుమారు కోటి మంది జనాభా ఉన్న మహానగరంలో రూ.కోట్లల్లో డిజిటల్ లావాదేవాలతో చిన్నపాటి నిర్లక్ష్యాలతో సైబర్ క్రైం ప్రమాదం పొంచి ఉంది.

**సైబర్‌కు పెద్ద టాస్క్..**

సైబర్ క్రైం ఫిర్యాదులు రూ.2లక్షల తక్కువగా ఉంటే అన్ని పోలీస్‌స్టేషన్లలో రిసెప్షన్‌లో స్వీకరిస్తారు. అదేవిధంగా ఆపై అధికంగా ఉంటే నేరుగా క్రైం పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేస్తారు. ముఖ్యంగా జోనల్ సైబర్ వారియర్స్ కేసు లు నమోదు, దర్యాప్తు ప్రారంభిస్తారు. అయితే ఇక్కడే టెక్నాలజీ సహాయంతో చాకచాక్యంగా వ్యవహరించి లింక్‌లు, నెంబర్లను గుర్తించి సైబర్ నేరాలను పసిగడుతారు. ఎక్కడెక్కడకు వెళ్లాయనే మెస్సేజ్‌లను గుర్తించడంతో పాటు రికవరీ సైతం సాధ్యమైనంత త్వరగా అందించేలా పోలీసులు పకడ్బందీ ప్రణాళికలు సిద్ధం చేశారు. బ్యాంకులు, న్యాయస్థానాలు సమన్వయం చేస్తూ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ప్రతి జోనల్ సైబర్ సెల్ లో ఏడుగురు చొప్పున సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటారు. ఒక ఇన్‌స్పెక్టర్, ఎస్సై, అయిదుగురు సిబ్బందితో సెల్ కేసులు వేగవంతం చేస్తారు.

**వారానికి రెండు రోజులు అవగాహన...**

సైబర్ నేరాలపై వారానికి రెండు రోజులు ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయించారు. సమాజంలో ఏరకాలుగా మోసాలకు పాల్పడుతున్నారో వివరించాలని సూచించారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయా లు, బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని పోలీసులు వారియర్స్‌కు స్పష్టంగా వివరించారు. అలాగే డిజిటల్ లావాదేవీలపై భద్రత కల్పించాలని, ఉపయోగించే విధానంలో పొరబాట్లను సరిచేయడంతో మోసాలకు తావు లేకుండా ఉంటుందని చెబుతున్నారు. కొత్త విధానాలపై ఇప్పటికే వారం రోజుల పాటు లీగల్ నిపుణులతో ట్రైన్ అయ్యారు.



హైదరాబాద్ వార్త

# లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**-స్కానింగ్ సెంటర్ల పనితీరు పరిశీలించేందుకు 15 ప్రత్యేక బృందాలు**
**-నిబంధనలు ఉల్లంఘిస్తే పోలీస్ కేసు ..2లక్షల జరిమానా**
**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి, డిఎంహెచ్‌వో డాక్టర్ వెంకటి తదితరులు

**హైదరాబాద్,మే 30,ప్రభాతవార్త:** లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని స్కానింగ్ సెంటర్లో అర్హులైన డాక్టర్లు రికార్డులు రిపోర్టులు అనుమతి పొందిన స్కానింగ్ మిషన్లు మాత్రమే ఉండాలని మార్పులు ఉంటే వెంటనే జిల్లా వైద్య–ఆరోగ్య శాఖ అధికారికి తెలియజేయాలని లేకుంటే చట్టరీత్యా కేసులు నమోదు చేసిజరిమానా విధిస్తామని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హెచ్చరించినారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన జిల్లా అప్రోప్రీట్ అథారిటీ కమిటీ పిసిపి ఎన్డిటి చట్టము సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని స్కానింగ్ కేంద్రాలు విధిగా నిర్దేశించిన రూల్స్ ప్రకారము నిర్వహించాలన్నారు. స్కానింగ్ చేయించుకున్న గర్భిణీ స్త్రీల వివరాలు తప్పని సరిగా రిజిస్టర్‌లో నమోదు చేసి అదే రోజు ఆన్లైన్లో వివరాలు ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. జిల్లాలో స్టేట్ మానిటరింగ్, జిల్లా తనిఖీ బృందాలు నిర్వహించిన తనిఖీలో సికింద్రాబాద్ లోని న్యూ లైఫ్ ఆసుపత్రిలో అనుమతి లేని స్కానింగ్ మిషన్ ను గుర్తించి సీజ్ చేసి యాజమాన్యంపై చట్టరీత్య కోర్టులో కేసు నమోదు చేయాలని, సైదాబాద్ లోని వివేకాసుపత్రిలో అనుమతి లేకుండా ఉన్న రెండు స్కానింగ్ మిషన్ల గుర్తించినందుకు 2లక్షల రూపాయలు జరిమానా విధించాలని ఆదేశించారు.జిల్లాలో సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్లు నిర్వహించిన తనిఖీలో నిబంధనలు ఉల్లంఘించిన 26 స్కానింగ్ సెంటర్లకు 50 వేల రూపాయల చొప్పున జరిమానా విధించి వసూలు చేయాలన్నారు. తిరిగి అదే విధంగా అతిక్రమించినట్లయితే స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ రద్దు చేయాలన్నారు.లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాలు, వీటికి సంబంధించిన సమస్యలపై టోల్ ఫ్రీ నెంబర్ 1800 -599-3366 ద్వారా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి పిర్యాదు చేయాలని, చట్టముపై విరివిగా అవగాహన సదస్సులు, ప్రచారము నిర్వహించాలన్నారు.మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం, విద్యాశాఖ స్వచ్ఛంద సంస్థల సహకారంతో చట్టముపై అన్ని ప్రభుత్వ కళాశాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లా వైద్య–ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె. వెంకటి జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం అమలుపై, నిర్వహిస్తున్న కార్యక్రమాలపై, నిబంధనలు ఉల్లంఘించిన స్కానింగ్ సెంటర్ల పై తీసుకోనున్న చర్యలపై, స్వచ్ఛంద సంస్థల సహకారంతో నిర్వహించిన అవగాహన సదస్సులపై నివేదిక సమర్పించారు. ఈ సమీక్షా సమావేశంలో సహాయ పోలీస్ కమిషనర్ వెంకటేశ్వర రెడ్డి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వందన, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్లు, జిల్లా మీడియా అధికారి జక్కుల రాములు, టి నరసింహ,అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మూర్ఛతో స్పృహ కోల్పోయిన వాహనదారుడు

**-స్పందించి కాన్వాయ్ నిలిపివేసిన మంత్రి సీతక్క**
**-బాధితుడికి స్వయంగా ప్రథమ చికిత్స**



**హైదరాబాద్,మే 30, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలోని పంజాగుట్ట వద్ద శుక్రవారం సాయంత్రం ఒక సంఘటన చోటుచేసుకుంది. రాష్ట్ర మంత్రి సీతక్క తన మానవతా దృక్పథాన్ని మరోసారి చాటుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ఒక వ్యక్తికి సకాలంలో సహాయం అందించి ఆదుకున్నారు. వివరాల్లోకి వెళితే, శుక్రవారం సాయంత్రం పంజాగుట్ట ఫ్లైఓవర్ మీదుగా వెళుతున్న ఒక వాహనదారుడు మూర్ఛ రావడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. అదే సమయంలో అటుగా తన కాన్వాయ్ ప్రయాణిస్తున్న మంత్రి సీతక్క ఆయనను గమనించారు. వెంటనే స్పందించి తన వాహనశ్రేణిని ఆపాలని ఆదేశించారు. వాహనం దిగి, అస్వస్థతకు గురైన వ్యక్తి వద్దకు చేరుకున్నారు. ఆవ్యక్తి చేతిలో తాళం చెవులు ఉంచి, స్పృహలోకి వచ్చేంత వరకు ఆమె అక్కడే ఉన్నారు. తక్షణ వైద్య సహాయం కోసం అతన్ని సమీపంలోని ఆసుపత్రికి తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. మంత్రి హోదాలో ఉన్నప్పటికీ, కేవలం అధికారులకు సూచనలు ఇవ్వడమే కాకుండా, స్వయంగా బాధితుడికి సేవలు చేయడం పట్ల అక్కడున్న వారు హర్షం వ్యక్తం చేశారు.

## 2 నుంచి టిటిడి శ్రీవారి దేవాలయం 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు



ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న యు.రమేష్, త్రినాథాబాబు తదితరులు

**సైఫాబాద్, మే 30 ప్రభాతవార్త:** హిమాయత్‌నగర్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానములు (టిటిడి) బాలాజీ భవన్‌లోని కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు జూన్ 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు అత్యంత వైభవంగా అంగరంగా వైభవంగా కన్నుల పండువలాగా నిర్వహిస్తున్నామని టిటిడి ఎఇవో యు.రమేష్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బాలాజీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డోనర్ త్రినాథ్‌బాబుతో కలిసి ఆయన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. జూన్ 2వ తేదీ సాయంత్రం 6 గంటలకు దేవాలయం ప్రాంగణంలో అంకురార్పణంతో ఈ బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 3వ తేదీ మంగళవారం ఉదయం 6 గంటలకు ధ్వజారోహణం జరుగుతుందని, 10 గంటలకు శేషవాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి ఊరేగింపు కార్యక్రమం పురవీధుల్లో ఘనంగా జరుగుతుందన్నారు. అలాగే రాత్రి 8 గంటలకు హనుమంత వాహనంపైన శ్రీవారి ఊరేగింపు ఉంటుందన్నారు. 4వ తేదీ బుధవారం ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనంపై శ్రీవారి ఊరేగింపు, 10 గంటలకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 6 గంటలకు చంద్రవాహనంపై శ్రీవారి ఊరేగింపు కొనసాగుతుందని ఆయన విమరించారు. అలాగే 5వ తేదీ గురువారం ఉదయం 8 గంటలకు గజ వాహనంపై శ్రీవారి ఊరేగింపు పురవీధుల్లో ఉంటుందని, 10 గంటలకు శాంతి కళ్యాణం, రాత్రి 8 గరుడ వాహనంపై ఊరేగింపు జరుతుందని, 6వ తేదీ ఉదయం 8 గంటలకు రథోత్సవం, సాయంత్రం అశ్వ వాహనంపై ఊరేగింపు జరుగుతుందన్నారు. 7వ తేదీ బ్రహోత్సవాలు ముగింపు జరుగుతుందని, ఈ సందర్భంగా శ్రీవారికి మహాపూర్ణాహుతి, సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం, రాత్రి 9 గంటలకు ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని రమేష్ తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టిటిడి ప్రతినిధులు హరిబాబు, శ్రీనివాసప్రభు, శ్రీనివాస మణికంఠ, లక్ష్మీపతి, బ్రహ్మోత్సవాల కంకణ బట్టర్ కె.కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి దారుణ హత్య

**-కక్షతోనే స్నేహితుడిని హత్య చేసిన సిద్దు రెడ్డి**



హత్యగురైన సాయి కార్తీక్

**అత్తాపూర్ మే30, ప్రభాతవార్త :** భార్యతో విడిపోవడానికి కారణం స్నేహితులే అన్ని కక్షతో తోటి స్నేహితుడిని హత్య చేసిన దారుణ సంఘటన రాజేంద్రనగర్ పోలీసులు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.సిఐ క్యాస్ట్రో వివరాల ప్రకారం....రాజేంద్రనగర్ పరిధిలోని బుద్వేల్‌లో ఓ యువకుడు హత్య గురైనట్లు సమచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకోని పరిశీలించగా సాయికార్తీక్ (29) హత్య గురైయ్యాడు.అయితే సాయికార్తీక్ ,సిద్దార్థ్ రెడ్డి గత నాలుగు సంవత్సరాలుగా స్నేహితులుగా ఉన్నారని వారు కలిసి బిజినెస్ పెట్టడం జరిగిందని బిజినెస్ కోసం సిద్ధార్థ్ రెడ్డి 6 లక్షల రూపాయలను స్నేహితులకు ఇచ్చాడు.తీరిగి డబ్బులు ఇవ్వమని అడుగుతే ఇవ్వకుండా ఇబ్బందులు గురిచేస్తుండడంతో పాటు అదేవిధంగా తన మొదటి భార్య విడిపోవడానికి సాయికార్తీక్ ,వారి స్నేహితులే కారణమని బాగా కక్ష్య పెంచుకున్నాడు.పక్క ప్లాన్ ప్రకారం గురువారం రాత్రి బుద్వేల్‌లోని ఓ రూమ్ సాయికార్తీక్, ఇతర స్నేహితులతో కలిసి సిద్ధార్థ రెడ్డి మద్యం సేవించారు.ఈ క్రమంలో డబ్బులు విషయంలో గోడవ కావడంతో సిద్ధార్థ్ రెడ్డి కత్తీతో సాయికార్తీక్ ను పొడించి చంపాడు మరో స్నేహితుడు నవీన్‌ను చంపాడానికి ప్రయత్నం చేయగా అతను తప్పించుకొని పారిపోయాడు.ఈ విషయాన్ని గమనించిన స్థానికులు నిందితుడు సిద్ధార్థ రెడ్డిని పట్టుకొని పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ క్యాస్ట్రో వెల్లడించారు.

## వివాహేతర సంబంధం.. యువకుడి దారుణ హత్య

**జీడిమెట్ల, మే 30, ప్రభాతవార్త**

వివాహేతర సంబంధం నేపథ్యంలో ఓ యువకుడు దారుణ హత్యకు గురైన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ భరత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్ట పరిధిలోని శ్రీనివాస్ నగర్‌కు చెందిన మహమ్మద్ బిలాల్ (32) ఫ్యాబ్రికేషన్ పనులు చేస్తుంటాడు. అదే ప్రాంతానికి చెందిన ఒంటరి మహిళతో అతను వివాహేతర సంబంధం ఏర్పర్చుకున్నాడు. ఈ విషయం తెలుసుకొన్న బోరబండలో నివాసం ఉంటున్న ఆమె కుమారుడు సయ్యద్ డానిష్ (23) బిలాల్‌పై కక్ష పెంచుకొని తరచూ అతనితో గొడవ పడుతుండేవాడు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం డానిష్ బిలాల్‌కు ఫోన్ చేసి మద్యం తాగటానికి రమ్మన్నాడు. దీంతో బిలాల్ తన స్నేహితుడు అస్లాం (23)ను తీసుకొని అతని వద్దకు వెళ్లాడు. అనంతరం ముగ్గురూ కలిసి గాజులరామారంలోని చింతల్ చెరువు కట్ట మీద కూర్చుని మద్యం తాగారు. ఈ సందర్భంగా వారి మధ్య తలెత్తిన వివాదం ఘర్షణకు దారితీయడంతో బిలాల్ తన వద్ద ఉన్న కత్తితో డానిష్‌ని పొడిచి అక్కడి నుంచి పారిపోయాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**కంటోన్మెంట్, మే 30 ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మారేడుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది ఇన్‌స్పెక్టర్ నోముల వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం అడ్డగుట్టకు చెందిన మహిముద్ (45) మారేడుపల్లి రామ్ సర్కిల్ సమీపంలోని టీ స్టాల్‌ను నిర్వహిస్తున్నాడు కొన్ని ఇబ్బందులతో పాటుహోటల్‌కు సక్రమంగా నడవక పోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువయ్యాయి. ఆందోళనకు గురైన హోటల్ నిర్వాహకుడు శుక్రవారం ఉదయం హోటల్లోనే పురుగుల మందు సేవించి ఆత్మ అత్యా చేసుకున్నాడు విషయం తెలిసిన మారేడుపల్లి పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు ఈ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

## ఘనంగా రామాలయం నాలుగవ వార్షికోత్సవ వేడుకలు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న నాయకులు

**కెపిహెచ్బి కాలనీ, మే 30, ప్రభాతవార్త**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శివమ్మ కాలనీలో గల శ్రీ రామాలయం 4వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి శాసనసభ్యులు పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ముఖ్యఅతిథిలను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎండి ఇబ్రహీం, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, జిల్లా గణేష్, రాజేష్ చంద్ర, కాశినాథ్ యాదవ్, ఆలయ చైర్మన్ రామచందర్, కాలనీ అధ్యక్షులు కె.నరసింహులు, సిద్దయ్య, జి. కృష్ణ, జి.అంజి, నవీన్, గిరి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి, దేశానికి దిశా నిర్దేశం చేసే సత్తా కాంగ్రెస్‌కే ఉంది : ముప్పిడి గోపాల్



ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బోయిన్‌పల్లి వ్యవసాయ మార్కెట్ తొలి మాజీ చైర్మన్ ముప్పిడి గోపాల్ తదితరులు

**కంటోన్మెంట్, మే 30 ప్రభాతవార్త:**

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన సందర్భంగా బోయిన్‌పల్లి వ్యవసాయ మార్కెట్ తొలి మాజీ చైర్మన్ ముప్పిడి గోపాల్ శుక్రవారం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సందర్భంగా ముప్పిడి గోపాల్ మాట్లాడుతూ రాష్ట్రానికి, దేశానికి మార్గనిర్దేశం చేయగలిగిన ఏకైక పార్టీ, ప్రభుత్వం కేవలం కాంగ్రేసేనని అన్నారు. అహర్నిశలు ప్రజాసేవకే అంకితమైన మంత్రి శ్రీధర్‌బాబు జన్మదినం అంటే రాష్ట్రానికే పండగరోజని కొనియాడారు. ఆయనలాంటి నాయకుడు ఉండడం అదృష్టకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కీసర రామలింగేశ్వర స్వామి ట్రస్టు బోర్డు మెంబర్ సురేష్ యాదవ్, గణేష్ దేవాలయం ధర్మకర్త వి. నరేష్, కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు

## అడ్డగుట్టలో బిజెపిని మరింత బలోపేతం చేయాలి : భరత్ గౌడ్



అడ్డగుట్ట బిజెపి నూతన కమిటీని ప్రకటిస్తున్న మహంకాలి జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్,గాజుల సౌందర్య

**అడ్డగుట్ట,మే 30 ప్రభాతవార్త:** దక్షిణ భారత దేశంలో అతిపెద్ద మురికివాడగా పేరొందిన అడ్డగుట్టలో బిజెపిని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు నాయకులు సైనికుల్లా పనిచేయాలని బిజెపి మహంకాలి జిల్లా అధ్యక్షుడు జి.భరత్ గౌడ్ తెలిపారు. శుక్రవారం అడ్డగుట్ట డివిజన్ బిజెపి నూతన కార్యవర్గాన్ని ఆయన ప్రకటించారు. అధ్యక్షురాలుగా గాజుల సౌందర్య, ఉపాధ్యక్షులుగా శ్రీధర్, దుర్గా, చిరంజీవి, వసంత నాయక్, ప్రధాన కార్యదర్శులుగా గంబీరావ్‌పేట్ సాయన్న, హరిప్రసాద్, కార్యదర్శులుగా కె.జ్ఞానేశ్వర్, ఆర్.విజయ్ కుమార్, పి.లక్ష్మణ్, ఏ.కళ్యాణ్,కోశాధికారిగా ఎం.మోహన్‌లను నియమించినట్లు ఆయన తెలిపారు.

## బాలకృష్ణకు ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డును ప్రకటించటం అభినందనీయం : సాయిబాబా



సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

**ముషీరాబాద్, మే 30, ప్రభాతవార్త:** బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ ఛైర్మన్‌గా పేద రోగులకు వైద్యం అందించేందుకు క్యాన్సర్ ఆసుపత్రిని ఎంతో అభివృద్ధి ఏసి, దేశంలోనే గొప్ప ఆసుపత్రిగా తీర్చిదిద్దిన బాలకృష్ణ సేవా నిరతిని, నట కౌశలాన్ని గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డును ప్రకటించటం ఎంతో అభినందనియమని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా కొనియాడారు. శుక్రవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు చలన చిత్ర రంగంలో 50 సంవత్సరాలు నటుడిగా, తండ్రికి తగ్గ తనయుడిగా రాణించి, తండ్రి ప్రమేయం లేకుండా రాజకీయాలకు అతీతంగా స్వశక్తితో అటు సినీ రంగంలో, ఇటు రాజకీయ రంగంలో రాణిస్తున్న బాలకృష్ణకు ఈ అవార్డు రావటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు.



సిద్ స్ ఫామ్ లో గిగిల్ ఫెస్ట్‌పై జరిగిన సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

## రైల్ పట్టాలపై ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలి : ఎంపీ ఈటల

**అడ్డగుట్ట,మే 30 ప్రభాతవార్త:** రైల్ పట్టాలు దాటుతుండగా అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, వాటి నివారణకు శాశ్వత పరిష్కారానికి తగుచర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులను ఆదేశించారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో అత్యధిక రైల్వే లైన్‌లు, రైల్వేస్టేషన్లు ఉన్నాయని, దేశం నలుమూలలకు వెళ్లే రైళ్లు ఈ ప్రాంతాల గుండానే ప్రయాణిస్తున్నాయి. రైల్ పట్టాలు దాటుతూ ప్రతి ఏటా 700 మంది ప్రాణాలు కోల్పోతున్నారని రైల్వే అధికారుల దృష్టికి తెచ్చారు. రైల్ ప్రమాదాల్లో ప్రాణ నష్టం కాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని రైల్వే అధికారుల దృష్టికి తెచ్చారు. ప్రమాదాలు నివారణకు రైల్వే ట్రాక్ పక్కన పెన్సింగ్ వేయాలని ఎంపీ సూచించారు. వాటి మరమ్మత్తులకు రాష్ట్ర ప్రభుత్వ నిధులు లేక పోయినా రైల్వే,కేంద్ర ప్రభుత్వ నిధులతో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డి.ఆర్.ఎం. బ్రతేష్‌కుమార్ జైన్, ఆర్‌పిఎఫ్. ఎస్.పి.అరోమాసింగ్, సీనియర్ డిసిఎం శఫాలీ, కో-ఆర్డినేటర్ రామారావు, కంటోన్మెంట్ బోర్డు మెంబర్ బానుక నర్మధ,మోండా కారో ్పరేటర్ కొంతం దీపికలు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.



రైల్వే అధికారులతో సమావేశమైన ఎంపీ ఈటెల రాజేందర్

## గద్దర్ ఫిలిం అవార్డుల ప్రకటనకు వ్యతిరేకంగా ప్రభుత్వ దిష్టిబొమ్మలు దగ్ధం

**సైఫాబాద్, మే 30 ప్రభాతవార్త:** తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డుల ప్రకటన ఆంధ్ర పెద్దల కనుసన్నల్లో జరిగిందని, దీనికి వ్యతిరేకంగా జూన్ 1వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబోమ్మలను దగ్ధం చేయాలని తెలంగాణ సినిమా వేదిక పిలుపునిచ్చింది. 2014 నుంచి చేసిన అవార్డు ఎంపిక సరైనది కాదని, గద్దర్ పిలిం అవార్డులను వెంటనే రద్దు చేసి మరొక కమిటీ ద్వారా తెలంగాణ సినిమాలకే అవార్డులు ఇవ్వాలని వేదిక డిమాండ్ చేసింది. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేదిక గౌరవ అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్‌రాంరెడ్డి, కన్వీనర్ మోహన్‌బైరాగి, దర్శక, నిర్మాత సయ్యద్ రఫి, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తదితరులు మాట్లాడుతూ ఈ అవార్డుల ఎంపికపై తెలంగాణ కవులు, కళాకారులు, సినిమా రచయితలు, నటులు అందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అల్లు అర్జున్ వల్ల ఒక మహిళ చనిపోయి, ఒక అబ్బాయి ప్రాణప్రాయ స్థితిలో చికిత్స పొందుతున్నారని, పుష్ప-2 సినిమాలో స్మగ్లర్ పాత్ర పోషించిన సంఘ విద్రోహి అల్లు అర్జున్‌కు గద్దర్ అవార్డు ప్రకటించడం సిగ్గుచేటని వారు విమర్శించారు. అలాగే అనేక అవార్డుల ప్రకటనలో చాలా లోపాలు ఉన్నాయని, తక్షణమే రద్దు చేయాలని కోరారు. తెలంగాణ సినిమాలకు జరుగుతున్న అన్యాయాలపై తక్షణమే సిఎం రేవంత్‌రెడ్డి స్పందించాలని, లేకపోతే తగిన గుణపాఠం చెపుతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రముఖులు సైకిబాబా, మురళీధర్‌దేశ్‌పాండే, అరుణ, శ్రవణ్‌గౌడ్, రవి, హరి, సుజి, ప్రసాద్, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రఫి

## డాక్టర్ వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి ఇవ్వాలి

**-మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హసేన్**

**చిక్కడపల్లి, మే 30 ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్‌వెంకటస్వామి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హసేన్ డిమాండ్ చేశారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలు చేసి పార్టీ అధికారం రావడానికి వారిలో మాజీ కేంద్ర మంత్రి జి వెంకట స్వామి కుటుంబం ముందు వరసలో ఉన్నదని, స్వాతంత్రం వచ్చిన కాలం నుండి కాంగ్రెస్ పార్టీలో కాకా జి వెంకటస్వామి క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తూ అనేకసార్లు పార్లమెంటు సభ్యులుగా పని చేశారని, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో వెంకటస్వామి అహర్నిశలు కష్టపడి పార్టీకి అండదండగా ఉన్నారని డాక్టర్ వివేక్ సేవలను మంత్రివర్గంలో స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిడ్ల పరంజ్యోతి రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల నాగరాజు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముండ్లగిరి కాంతయ్య, జాతీయ ప్రధాన కార్యదర్శి మేకతొట్టి కాంతయ్య, జాతీయ ఉపాధ్యక్షులు బండి అశోక్, మంచాల వెంకటస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కామెర్ల జానయ్య, రాష్ట్ర కార్యదర్శులు దాసరి దేవయ్య, బేగరీ శివరాజ్ ,మాల మహానాడు తెలంగాణ వివిధ జిల్లాల అధ్యక్షులు బొయిల్ అఖిల్, సామరాజు, మన్నె కృష్ణయ్య, దండు రాజు, రత్నయ్య, దేవిదాస్, రాములు, బేకరీ గాలయ్య, బాబురావు గుంతెటి వీరభద్రం, పల్ల రాజశేఖర్, కట్ట దుర్గ ప్రసాద్, సంద యాదయ్య, బండ వరప్రసాదరావు, కంచి సత్యం, బొల్లు సత్యనారాయణ, గుమ్మడి కనకరాజు, కంచి మధు, గాదరి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేలతో పాటు , కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీకి విజ్ఞప్తి చేశారు.

## నేడు పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం..

**నిజాంపేట్, మే 30, ప్రభాతవార్త**

11కేవి మల్లంపేట, శ్రీహోమ్స్, ఏసీ టైర్స్, ప్రణీత్, రిసినా పరిధిలో నేడు ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు కెవిఆర్ రెయిన్‌బో కాలనీ, కెఆర్‌సిఆర్ కాలనీ, శ్రీ హోమ్స్, నందనవనం కాలనీ, ప్రణీత్ యూంటిల్లా రోడ్, రిసినియా స్కైయాన్, క్రాంతినగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని బాచుపల్లి ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు.

**నిజాంపేట్ సబ్‌స్టేషన్‌లో..**

11కేవీ శ్రీనివాస కాలనీ ఫీడర్‌లో నేడు ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు న్యూ శ్రీనివాస కాలనీ, నయారా పెట్రోల్ పంప్ ప్రాంతం, ఈశ్వర్ విల్లాస్, భవ్యాస్ ఆనంద్ ప్రాంతాలలో విద్యుత్ ఉండదు.

**ప్రశాంతి హిల్స్ సబ్‌స్టేషన్‌లో..**

11కేవీ ప్రశాంతి హిల్‌నస ఫీడర్‌లో మధ్యాహ్నం 3గంటల నుండి 5గంటల వరకు మధురనగర్ ఫేజ్ 1,2,3, శ్రీనివాస కాలనీ పార్క్ ప్రాంతం, ప్రశాంతి హిల్స్ ప్రాంతాలలో విద్యుత్ ఉండదని నిజాంపేట్ ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు.

**మయూరి సబ్‌స్టేషన్‌లో..**

11కేవీ రామ్ నరేష్ నగర్ కేబులల్ ఫీడర్ మధ్యాహ్నం 3గంటల నుండి 5గంటల వరకు రామ్ నరేష్ నగర్, హైదర్‌నగర్ గ్రామం, వెర్టెక్స్ అపార్ట్‌మెంట్స్, శ్రీనివాస అపార్ట్‌మెంట్స్‌లో, 11కేవవీ రామ్ నరేష్ నగర్ ఓహెచ్ ఫీడర్‌లో ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు ఏఎస్ రాజు నగర్, మిత్రహిల్స్, ప్రశాంత్ నగర్ ప్రాంతాలలో విద్యుత్ ఉండదు.

**వికాస్ సబ్ స్టేషన్‌లో..**

11కేవీ కేంద్రియ విహార్ ఫీడర్‌లో మధ్యాహ్నం 3గంటల నుండి 5గంటల వరకు కేంద్రీయ విహార్ ప్రాంతం, రత్నదీప్ వెనుక వైపు ప్రాంతాలలో విద్యుత్ ఉండదు. మియాపూర్ ఎక్స్ రోడ్ సబ్‌స్టేషన్‌లో నేడు ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు న్యూ కాలనీ, లక్ష్మీనగర్, ఎస్ఎంఆర్ వినయ్ సిటటీ, నరేన్ గార్డెన్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుంది.

## ఘనంగా వైశ్య అచీవర్స్ అవార్డ్స్ ప్రదానోత్సవం



వైశ్య అచీవర్స్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:**

వైశ్య అచీవర్స్ అవార్డుల ప్రధానోత్సవ వేడుకలు అన్వయ కన్వెన్షన్లో వైశ్య ఆచీవర్స్ అవార్డ్స్ చైర్మన్ మడిపడిగె రాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్, మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, బండారు సుబ్బారావు. ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కాల్వ సుజాత, ప్రముఖ నటుడు పద్మశ్రీ బ్రహ్మానందం, సినీనటి ఐశ్వర్య రాజేష్, విశిష్ట అనంద్, వర్చుసా వెంకట్, కులకర్ణి, మణిదీప్ తదితరులు పాల్గొని వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వైశ్య ప్రముఖులను వైశ్య అచీవర్స్ అవార్డ్స్ తో ఘనంగా సత్కరించి అభినందించారు. ఆయా రంగాలకు చెందిన 18 మంది ప్రముఖులు అవార్డులను అందుకున్నారు. వైశ్య అచీవర్స్ అవార్డుల కమిటీ డైరెక్టర్స్ ఎం.నరేష్, నీలిమా, జి.కళ్యాణి, పి.శివకుమార్, సతీష్, సంతోష్, రవి, జగన్, ఆనంద్, సునిల్. తదితరులు పాల్గొన్నారు

## వృద్ధులను చిన్నపిల్లలుగా ఆదరించాలి: రామ్మూర్తి గౌడ్

**హైదరాబాద్, మే 30 ప్రభాతవార్త**

వృద్ధులను చిన్నపిల్లలుగా ఆదరించాలని బిసి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రామ్మూర్తిగౌడ్ అన్నారు. శుక్రవారం చంద్రమ్మ అనే మృద్దురాలు తన కుటుంబంలో నెలకొన్న గొడవలతో మనస్థాపానికి గురై, ఇంట్లో చెప్పకుండా అనాథగా రోడ్డుపై వెళ్లుండగా రామూర్తిగౌడ్ చూసి ఆదరించాడు. అప్పటికే తీవ్ర అస్వస్థతకు గురైన ఆమెకు సపర్యలు చేసి, వృద్దురాలు ఎక్కడ నుంచి వచ్చిందో వివరాలు తెలుసుకున్నారు. నల్గొండ జిల్లా చందంపల్లి గ్రామానికి చెందిన చంద్రమ్మగా తెలుసుకున్న రామ్మూర్తి గౌడ్ తన కారులో వృద్దురాలును కూర్చోబెట్టుకొని ఆమె కూతురు కొడుకు ఉన్న నివాసానికి వెళ్లి ఆమె మనవడు సాయి అనే వ్యక్తికి అప్పగించారు. ఈ సందర్భంగా రామ్మూర్తిగౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో కుటుంబ గొడవలతో ఎవ్వరికి చెప్పకుండా కొందరు వృద్దులు నగరానికి వచ్చి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఆయా కుటుంబాలు వృద్దులను చంటిపిల్లలుగా చూసుకోవాలని కోరారు. కనిపించని దేవుడి కంటే కుటుంబానికి ఎన్నో త్యాగాలు చేసిన వృద్దులు గొప్పవారని,వృద్ధుల పట్ల ప్రేమ అప్యాయతలు కనపరుస్తూ వారి క్షేమానికి పాటుపడాలని పేర్కొన్నారు.

## ముగిసిన ప్రభుత్వ ఉపాధ్యాయుల శిక్షణ

**అత్తాపూర్ మే30,ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో చేరే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని వారి తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించి విద్యార్థులను చేర్పించాలని కోర్స్ డైరెక్టర్, ఎంఈఓ శంకర్ రాథోడ్ పేర్కొన్నారు.శుక్రవారం రాజేంద్ర నగర్ పరిధిలోని ఎడిపై ప్రైవేట్ పాఠశాలలో ఐదు రోజుల ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కోర్స్ డైరెక్టర్ , ఎంఈఓ శంకర్ రాథోడ్ శిక్షణ ఉత్సాహంగా పాల్గొన్న 14 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. శిక్షణ కార్యక్ర మాన్ని గురించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ శిక్షణలోని అంశాలను పాఠశాల స్థాయికి తీసుకువెళ్లి ఉత్తమ ఫలితాలను సాధిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఆర్పీలు శిక్షణకు సంబంధించిన అంశాలను చక్కగా వివరించినందుకు మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ అభినందించారు .



## ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగంలోబడి పనిచేయాలి : జె.బి.రాజు

**చిక్కడపల్లి, మే 30 ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని విశ్రాంత ఐఏఎస్ అధికారి జె.బి.రాజు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో టిజిఎస్ఆర్‌టిసి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వర్కర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, ఆర్టీసి డ్రైవర్ గడ్డం శ్రీనివాస్ పదవి విరమణ సభ శుక్రవారం బాగ్‌లింగంపల్లి వివిఎస్టీ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా జెబి.రాజు మాట్లాడుతూ నేడు అన్నివర్గాల ప్రజలు భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగ వల్లనే సముచిత న్యాయం లభిస్తోందని అన్నారు. అంబేద్కర్ లేకపోతే బ్రతుకులు ప్రశ్నార్థకంగా మారేవన్నారు. ఆర్టీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌లు వెంకన్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉన్నత విద్యను అభ్యసించడానికి ముందుకు రావాలని, చదువులేకపోతే జీవితం లేదన్నారు. దీంతో పాటు సమాజాభ్యుదయానికి ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలన్నారు. గత ముదు దశాబ్దాలకుపైగా గడ్డం శ్రీనివాస్ ఎస్సీ ఎస్టీ వర్గాల అభివృద్ధి కోసం, వారి సమస్యల సాధనకు విశేషంగా కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఓఈ, పి అండ్ ఎఎం) మునిశేఖర్, ఆర్టీసి సిపిఎం ఉషాదేవి, విశ్రాంత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఎ) కృష్ణకాంత్, రీజనల్ మేనేజర్ శ్రీధర్, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కె.కృష్ణ, చీఫ్ అడ్వైజర్ పి.సుభాష్, మహిళా నాయకురాలు చంద్రకళ, రాష్ట్ర నాయకులు కె.అంబరీష్, కె.సత్యనారాయణ, ఎం. శేఖరయ్య, సి.విజయారావు, వెంకటేష్, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వర్కర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ కుటుంబ సభ్యులు సూర్యకళ, భూపతి రాహుల్‌దేవ్, భూపతి కల్పనతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల నుంచి ప్రతినిధులు హాజరై గత మూడున్నర దశాబ్దాలుగా ఆర్టీసి సంస్థ అభివృద్ధితో పాటు ఉద్యోగులకు విశేషంగా సేవలందించిన గడ్డం శ్రీనివాస్ సేవలను కొనియాడుతూ ప్రశంసించారు. అనంతరం ఘనంగా సత్కరించారు.



పదవి విరమణ చేసిన టిజిఎస్ఆర్‌టిసి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వర్కర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, ఆర్టీసి డ్రైవర్ గడ్డం శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న విశ్రాంత ఐఏఎస్ అధికారి జె.బి.రాజు తదితరులు

## కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి

**-బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జసత్యం**

**హైదరాబాద్, మే 30,ప్రభాతవార్త:**

తెలంగాణ తొలి మలిదశ ఉద్యమ నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జసత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ చైర్మన్ రాపోలు జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి పెద్ది జగదీష్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి గుజ్జసత్యం ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ట్యాంక్ బండ్ మీద ఉన్న బాపూజీ విగ్రహం వద్ద ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 1969 సంవత్సరంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని చూసి తట్టుకోలేక క్యాబినెట్ మంత్రి పదవిని తృణప్రాయంగా భావించి రాజీనామా సమర్పించిన గొప్ప త్యాగమూర్తి బాపూజీ అన్నారు. నాడు మొదలైన తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి పలు దఫాలుగా ఉద్యమాన్ని నడిపిస్తూ అందరికీ మార్గనిర్దేశం చేశారని తెలిపారు. 2001 సంవత్సరంలో మొదలైన మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన నివాసం జలదృశ్యంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి ఇచ్చి తన సర్వస్వం త్యాగం చేసిన మహనీయుడన్నారు. 97 సంవత్సరాల వయసులో కూడా ఢిల్లీలో నిరాహార దీక్ష కొనసాగించి తెలంగాణ పట్ల తన నిబద్ధతను చాటిన గొప్ప పోరాట యోధుడని తెలిపారు. ఈసందర్భంగా ట్యాంక్‌బండ్‌పై జరిగే కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ సభ్యులు రఘురాం, యాదగిరి, చంద్రమోహన్, రాజునేత, నరేందర్‌నేత తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న గుజ్జసత్యం, రాపోలు జ్ఞానేశ్వర్, పెద్ది జగదీష్ తదితరులు

## కార్పొరేటర్‌లతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కెపిహెచ్బి కాలనీ, మే 30, ప్రభాతవార్త**

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గ కార్పొరేటర్‌లతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా కాంగ్రెస్ నాయకులు ప్రజలను ఎంతో వేదిస్తున్నారని వీరి అరాచకాలకు ప్రజలు బలి అవుతున్నారని వారికి అండగా ఉండాలని తెలిపారు. బిఆర్ఎస్ పరిపాలనలో కెసిఆర్ నాయకత్వంలో ఎప్పుడు కూడా ఇలాంటి అరాచకాలు జరగలేదని అన్నారు. తమ పార్టీ నిరుపేదలకు ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈపాటికే ప్రజలు కాంగ్రెస్ పాలనలో విసుగెత్తి పోయారని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ధైర్యం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్దమ్ నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దీన్, మహేశ్వరి శ్రీహరి, పగడాల శిరీష బాబురావు, మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబురావు పాల్గొన్నారు.

## ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ఎక్కిన తెలంగాణ డాక్టర్లు..



జాతీజ జెండాను ఆవిష్కరించిన డాక్టర్లు

**కెపిహెచ్‌బి కాలనీ, మే 30, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరం కూకట్పల్లికి చెందిన పదిమంది డాక్టర్లతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు డాక్టర్ వంశీ రెడ్డి తన డాక్టర్ల బృందంతో కలిసి నేపాల్ దేశం నుండి ట్రెక్కింగ్ చేస్తూ ఎవరెస్టు బేస్ క్యాంప్ చేరుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీ ఎవరెస్టు డేను పురస్కరించుకొని నేల మట్టం నుండి ఎవరెస్టు బేస్ క్యాంప్ 5364 మీటర్లు ఎక్కగా అక్కడి నుండి కాలపత్తర్ 5555 మీటర్ల ఎత్తు ఎక్కామని తెలిపారు. ఎవరెస్టు డే సందర్భంగా చేరుకున్నందుకు వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎవరెస్టు శిఖరం ఎక్కే బేస్ క్యాంప్ వద్ద జాతీయ జెండాను ఎగరవేసేందుకు అక్కడకు చేరుకున్నట్లు ఫోన్ లైన్లో తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేదర్ వంశీధర్, డాక్టర్ ప్రదీప్ రెడ్డీ, డాక్టర్ కమలాకర్, డాక్టర్ పవన్, డాక్టర్ రమేష్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ శివ, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బోనాలు ఉత్సవాలు జరుపుకోవాలి : నిరంజన్



తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ కు మొక్కను అందజేస్తున్న గోల్కొండ జగదాంబికా దేవాలయ కమిటీ సభ్యులు

**మెహదీపట్నం, మే 30, ప్రభాతవార్త :**

చారిత్రాత్మకమైన గోల్కొండ బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ కోరారు. ఆషాడ మాస బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని తెలిపారు. గోల్కొండ జగదాంబికా దేవాలయ చైర్మన్ కె.చంటిబాబు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు శుక్రవారం బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం జి నిరంజన్ మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బోనాల ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తాయని, బోనాల ఉత్సవాలను ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తి భావంతో నిర్వహించేందుకు కమిటీ సభ్యులు కృషి చేయాలని సూచించారు. ఆయనను కలిసిన వారిలో దేవాలయ కమిటీ సభ్యులు నాగులపల్లి శ్రీకాంత్, ఏ సంతోష్ గౌడ్, ప్రదీప్ కుమార్ ఆకుల, డి.అనిత, జోగి యాదగిరిలు ఉన్నారు.

## జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్లు





జోనల్ కమిషనర్ రవికిరణ్‌ను కలిసిన కార్పొరేటర్లు దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్,అమృత, పద్మా వెంకటరెడ్డి,కన్నె ఉమారమేష్‌యాదవ్ తదితరులు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:**

అంబర్‌పేట నియోజకవర్గంలోని పలు డివిజన్లలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పలువురు కార్పొరేటర్లు శుక్రవారం సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నియోజకవర్గంలోని గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత, బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మ వెంకటరెడ్డి, కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమారమేష్ యాదవ్‌లు జోనల్ కమిషనర్‌ను కలుసుకున్నారు. వచ్చే వర్షాకాలం దృష్ట్యా డివిజన్లో సిసి రోడ్లు, స్ట్రీట్ లైట్లు, నాలల పూడిక తీత తదితర సమస్యలను ఆయనకు వివరించారు. క్లీన్ అండ్ గ్రీన్, చేపడుతున్న పనుల్లో నాణ్యత పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు జోనల్ కమిషనర్ రవికిరణ్ సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## దోభీఘాట్ ఈదమ్మతల్లి దేవాలయం సమగ్రాభివృద్ధికి తనవంతు కృషి చేస్తా

**-గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్**

**చిక్కడపల్లి, మే 30 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్‌లోని దోభీఘాట్ ఈదమ్మతల్లి దేవాలయం సమగ్రాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయ కుమార్ అన్నారు. శుక్రవారం శ్రీ ఈదమ్మా తల్లి దేవాలయం పునర్నిర్మాణం లో భాగంగా దోభీఘాట్ బస్తీవాసుల కోరిక మేరకు కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ పునర్నిర్మాణ పనులను బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్‌తో కలిసి పరిశీలించారు. దేవాలయానికి అవసరమైన ఫ్లోరింగ్, గ్రైనేట్ స్టోన్, టైల్స్ తదితర అభివృద్ధి చేయడంతో పాటు లేబర్ వ్యవస్థను పూర్తిగా కార్పొరేటర్ అంద చేసారు. డివిజన్‌లో దేవాలయాల పునర్నిర్మాణాలు, అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందచేయడం, ఆలయాల అభివృద్ధిలో భాగస్వాములం కావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, బిజెపి ఓబీసీ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఎం. ఉమేష్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, సత్తి రెడ్డి, శివ కుమార్, ఆనంద్ రావు,జ్ఞానేశ్వర్,మరియు బస్తి వాసులు నగేష్, వెంకటేష్,మల్లికార్జున్,సాయికిరణ్,సురేష్,రమేష్,విష్ణు, లక్ష్మీ, పూజిత,సత్యనారాయణ పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్

### ఉద్యమకారులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి : యాదగిరి



మారేడ్‌పల్లి తహశీల్ కార్యాలయం వద్ద ప్రదర్శన నిర్వహిస్తున్న టీ.యూ.జే.ఏసి నేతలు ఎస్.యాదగిరి తదితరులు

**అడ్డగుట్ట,మే 30 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమ కారులకు ఇంటి స్థలాలు, రూ.30 వేల పెన్షన్, రూ.20 లక్షల బీమా పథకాలను ఇవ్వాలని టీయూజేఏసి చైర్మన్ సుల్తాన్ యాదగిరి డిమాండ్ చేశారు. శుక్రవారం అడ్డగుట్టలోని మారేడ్‌పల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రదర్శనలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం దినోత్సవం పురస్కరించుకొని జూన్ 2లోపల తెలంగాణ ఉద్యమ కారుల 11 డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీయూజేఏసి నేతలు దేవయ్య, మహ్మద్,వెంకట్ లక్ష్మి, వి.మురళీ, ఎన్.అంజమ్మ, ఇ.కిష్టయ్య, అరుణ, స్వరూప, కోటేశ్వర్ రావ్, రవిందర్, కిట్టు,సునీత తదితరులు పాల్గొన్నారు.

## మారేడ్‌పల్లి 2బిహెచ్‌కె లబ్ధిదారులకు తక్షణమే ఫ్లాట్లు కేటాయించాలి : ఎంపీ ఈటెల


ఎంపీ ఈటెల రాజేందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పోరేటర్ కొంతం దీపిక, బోర్డు మెంబర్ బానుక నర్మద,మారేడ్‌పల్లి 2బిహెచ్‌కె లబ్ధిదారులు

**కంటోన్మెంట్,మే 30 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గం వెస్ట్ మారేడ్‌పల్లిలో ప్రభుత్వం నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లలో స్థానికంగా నివాసం ఉంటున్న అర్హులైన లబ్ధిదారులకు ఫ్లాట్లను అలాట్ చేయడంలో రెవెన్యూ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక ఆధ్వర్యంలో శుక్రవారం మారేడ్‌పల్లి 2బిహెచ్‌కె లబ్ధిదారులు ఎంపీ ఈటెల రాజేందర్‌కు వినతిపత్రం అందజేశారు. వంద సంవత్సరాల పై బడి నుంచి ఓల్డ్ మారేడ్‌పల్లిలో 30, 40 ప్రధాన స్థలాల్లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న తమ స్థలాల్లో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. అధికారుల ఆదేశాల మేరకు తమ ఇండ్లను ఖాళీ చేయడంతో స్థానికంగా నివాసం ఉంటున్న ఆ స్థలంలో 468 ఇండ్లను నిర్మించింది. అందులోని మొదటి జాబితాలో 258 మందికి ఫ్లాట్లు కేటాయించారు. మిగిలిన స్థానిక లబ్ధిదారులకు ఫ్లాట్లు కేటాయించకుండా కొందరు బ్రోకర్లు, పైరవీకార్ల జోక్యంతో స్థానికులకు అన్యాయం జరుగుతుందని ఎంపీ దృష్టికి తెచ్చారు. ఎంపీ ఈటెల స్పందించి అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం జరుగకుండా వెంటనే ఫ్లాట్లు అలాట్ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్, స్థానిక లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నాలా కబ్జాపై ఫిర్యాదు..


కబ్జా చేసిన దృశ్యం

**నిజాంపేట్, మే 30, ప్రభాతవార్త**

బాచుపల్లి ఇంద్రానగర్ కాలనీలోని నాలా కబ్జాపై శుక్రవారం సయ్యద్ సబీల్ అలీ టౌన్ ప్లానింగ్ ఏసీపీకి, నిజాంపేట్ మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు. బాచుపల్లి ఇంద్రానగర్ కాలనీలోని ఎస్‌వీఎస్ అపర్ణ విల్లాల్లో నివాసం ఉంటున్న వారు నాలా కబ్జా చేసి కారు పార్కింగ్, గేటు నిర్మించారని తెలిపారు. దీనిపై గతంలో పలుమార్లు ఫిర్యాదు చేసామని తెలిపారు. నాలా ఇంద్రానగర్ నుండి వరద బాచుపల్లి బౌరుని చెరువులోకి కలుస్తుంది. ఈ సమస్యపై పరి ష్కారించగలరని కోరారు.

### పేదల వైద్య సేవలకు సహకారం : పద్మారావు గౌడ్


లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

**సికింద్రాబాద్, మే 30 ప్రభాతవార్త:**

సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన లాలాగూడ నివాసి వసంత, తుకారం గేట్ నివాసి మణెమ్మలు అనారోగ్యంతో సతమతమవుతున్న దశలో సమాచారం అందుకున్న స్థానిక శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ వారికి రూ. మూడు లక్షల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సీ) పత్రాలను సితాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలకు నాణ్యమైన భారంగా మారిన దశలో వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని పద్మారావు గౌడ్ అన్నారు. ప్రజలు అత్యవసర సందర్భాల్లో సితాఫలమండీ లోని తమ కార్యాలయాన్ని సూచించారు. వైద్య సేవలకు అధిక ప్రాము ఖ్యతను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. నిమ్స్ ఆసుపత్రిలో రోగులు చికిత్స పొందేందుకు వీలుగా ఈపత్రాలను అందించామని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు.

## బోరబండ కార్పొరేటర్ ,అతని పిఏ పై మానవహక్కుల కమిషన్‌లో పిటిషన్ దాఖలు

**యూసుఫ్‌గూడ, మే 30, ప్రభాతవార్త :**

బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్, అతని భార్య హబీబా సుల్తానా, పిఏ సప్తగిరిపై జాతీయ మానవ హకుల కమిషన్‌లో ప్రముఖ న్యాయవాది రామారావు ఇమ్మానేని పిటిషన్‌ను దాఖలు చేశారు. పిటిషన్‌ను కేసు నెంబర్ 12386/ఐఎ/2025గా నమోదు చేసి జాతీయ మానవ హక్కుల కమిషన్ విచారణ చేపట్టనున్నది. బోరబండ ప్రాంతంలో ఒక మాఫియా సామాంతర ప్రభుత్వాన్ని బాబా ఫసియుద్దీన్ నడుపుతున్నారని, పేదవాళ్ళు ఇళ్ళు కడితే మామూలు వ్యాపారం చేసే మామూళ్ళు ఈ విధంగా ఎన్నో రకాల అక్రమ వసూళ్ళకు బాబా పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఈ బెదిరింపులకు తట్టుకోలేకే రెండురోజుల క్రితం సర్దార్ అనే వ్యక్తి మృతి చెందాడు. 3వ అంతస్థు పైనుంచి దూకి సర్దార్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడని దీనిపై నగర పోలీసు కమిషనర్ పివి ఆనంద్‌ను వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ందిగా ఆదేశించాలంటూ జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను న్యాయవాది రామారావు ఇమ్మనేనిని ఆశ్రయించారు.

## ప్రజాప్రతినిధులు ప్రజా సేవలో భాగస్వామ్యం కావాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్


మారేడ్‌పల్లి పార్కులో సీసీ కెమరాలను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్,మే 30 ప్రభాతవార్త:** ప్రజాప్రతినిధులు, రాజకీయనాయకులు ప్రజలకు సేవ చేసేందుకే ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధికి పాటుపడాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మోండా డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత చి ద్రబోయిన సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో వెస్ట్ మారేడ్‌పల్లి నె హ్రూ నగర్ పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమరాలను శుక్రవారం శ్రీగణేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మోండా డివిజన్ అభివృద్ధికి రూ. 3 కోట్ల నిధులు మంజూరైనట్లు అయన తెలిపారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు ప్రాంత ప్రజలకు సరిపడు మంచినీరు అందించేందుకు 5.9 నుంచి 6.9 ఎంజిడి నీటిని సరఫర చేశామన్నారు. రూ.23.50 కోట్లతో మట్ పోర్ట్ గ్రౌండ్‌లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా సంతోష్ యాదవ్ సహకారంతో సీసీ కెమరాలను ఏర్పాటు చేసినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు చి ద్రబోయిన వైష్ణవి యాదవ్, వితలేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ అల్లాడి గౌరి శంకర్, నాయకులు నందికంటి రవి, నాగేశ్ యాదవ్, బాబురావ్, పార్కు డెవలప్‌మెంట్ కమిటీ ప్రతినిధులు మహేందర్, సి.కె.నరి ్సంగ్‌రావ్ ప్రెమాద , ప్రకాశ్‌రెడ్డి, కృష్ణ మోహన్, సూర్య, పాల్గొన్నారు.

**వెస్ట్ మారేడ్‌పల్లిలో..**

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని దర్గా సయ్యద్ హజ్రత్ జలాలుద్దీన్ బుద్ధుషావలిలో దర్గా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టనున్న రేనోవేషన్ పనులను ఆయన ప్రారంభించారు. దర్గా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా మజీద్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ అజాద్, సభ్యులు షేక్‌ఫరీద్, మహ్మద్,షాదిక్,అక్తర్, ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బాల మురుగన్ కుమారస్వామి ప్రధమ వార్షికోత్సవ పూజలు


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న తమిళయన్స్ అసోసియేషన్ సభ్యులు

**పేట్ బషీరాబాద్, మే 30, ప్రభాతవార్త**

సర్కిల్ పరిధి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ లోని సుభాష్ నగర్‌లో తమిళయన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొట్టాయి స్వామి అధ్యక్షతన, తమిళయన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాల మురుగన్ కుమారస్వామి ఆలయం మొదటి వార్షికోత్సవ పూజలు ఘనంగా జరిగాయి. ఈ పూజలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద పాల్గొని బాల మురుగన్ పూజలు నిర్వహించడం జరిగింది. తమిళయన్స్ అసోసియేషన్ ముఖ్య నాయకులు మాట్లడుతు బలమురుగన్ స్వామివారి ఆలయం నిర్మించి ప్రథమ వార్షికత్సవం సందర్బంగా మంగళ నాధ్యం, విగ్నేశ్వరా పూజ, గణపతి హోమం, రుద్ర హోమం, అస్త్ర హోమం తో పాటు శివ నాగ దేవతుల విగ్రహ ప్రతిష్టపన కూడా వేద పండితుల చేతుల మీదుగా నిర్వహించుకోవడం జరిగింది అని తెలిపారు. ఈ పూజ వేడుకల్లో స్థానిక స్థానిక ఎమ్మెల్యే వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొనందుకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. ఈ పూజ వేడుకల్లో రాజకీయ నాయకులు సుభాష్ నగర్ డివిజన్ ముఖ్య నాయకులు, ప్రముఖులుతో పాటు తమిళయన్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి. కొటస్వామి, వైస్ ప్రెసిడెంట్ ఆర్.గణేశన్, జనరల్ సెక్రటరీ కె. చిన్న స్వామి, ట్రెసారార్ టి.భాస్కర్, జాయింట్ సెక్రటరీ ఎస్ ఆనందం, తమిళయన్స్ అసోసియేషన్‌తో పాటు స్థానికులు మహిళలు, భకులు పాల్గొన్నారు.

### సన్మానాలు బాధ్యతలను పెంచుతాయి : ఏసిపి శశాంక్‌రెడ్డి


ఏసీపీ శశాంక్‌రెడ్డిని కలిసి కాంగ్రెస్ నేతలు మాదిరెడ్డి జలందర్‌రెడ్డి తదితరులు

**సికింద్రాబాద్, మే 30 ప్రభాతవార్త:**

ఈస్ట్‌జోన్ చిలకలగూడ డివిజన్ ఏసీపీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కే.శశాంక్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మదిరెడ్డి జలంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. ఈ సంధర్భంగా ఏసీపీ శశాంక్‌రెడ్డి మాట్లాడుతూ సన్మానాలు, సత్కారాలు మరింత బాధ్యతలను పెంచుతాయని తెలిపారు. నిత్యం ప్రజల మధ్య ఉంటే నేతలు నైతికతను కలిగిన విలువలను కార్యకర్తలకు సూచిస్తే ఉండాలని కోరారు. సమాజానికి ఉపయోగపడే సేవలను చేయడంలో అవసరమైతే తన సహాయ సహకారాలు కూడా అందిస్తానని ఏసీపీ శశాంక్‌రెడ్డి తెలిపారు. అలాగే శాంతిభద్రతలను కాపాడడంలో పౌరులు, నేతల సహకారం అవసరమవుతుందని, వారు కూడా పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎన్. కుమార్, పాపాసేట్, చంద్రమోహన్ యాదవ్, వినోద్, అడ్వకేట్ నవకాంత్, రామాంజనేయులు, శంకర్ రావు, ప్రతాప్ కుమార్, బ్యాంక్ రమేష్, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## పొగాకు వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించటమే ప్రధాన లక్ష్యం

**ముషీరాబాద్ యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్‌రెడ్డి**

**ముషీరాబాద్, మే 30, ప్రభాతవార్త:** పొగాకు తీసుకోవటం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించటమే పొగాకు వ్యతిరేక దినోత్సవ లక్ష్యమని ముషీరాబాద్ యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ మే 31వ తేదీ పొగాకు వ్యతిరేక దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. పొగాకు తీసుకోవటం వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె సమస్యలు, శ్వాస సమస్యలు, ఫెరిఫరల్ అర్టెరీ వ్యాధులు, సంతానలేమి, టైప్2 డయాబెటిస్, పంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పొగాకు తీసుకోవటం వల్ల అనేక అనారోగ్య సమస్యలు రావటమే కాకుండా, ఒక్కోసారి ప్రాణాలు సైతం పోయే ప్రమాదం ఉంది కాబట్టి దానికి దూరంగా ఉండాలని హెచ్చరించారు. పొగాకు తాగాలని అనిపించినప్పుడు ఏదో ఒక పనిలో బిజీ గా ఉండాలని, పొగాకును, సిగరెట్‌ను ప్రోత్సహించే వ్యక్తులకు దూరంగా ఉండాలని సూచించారు. ధూమపానాన్ని నివారించేందుకు మార్కెట్‌లో అనేక రకాల క్యాండీలు, చిగుళ్ల అందుబాటులో ఉన్నాయని, అంతేకాకుండా ధూమ పానం నుండి దూరంగా ఉండటానికి వ్యాయామం కూడా ఒక మంచి ఎంపిక అని, ఇది ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందని తెలిపారు.

## నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

**నార్సింగి, మే 30 ప్రభాతవార్త :** కొత్త సర్వీసుల రిలీజింగ్ చేయడం కోసం నేడు ఈ క్రింది ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నామని నార్సింగి సెక్షన్ ఏఈ వి.మణికంత పేర్కొన్నారు. శనివారం ఉదయం పది గంటల నుంచి పదిన్నర గంటల వరకు 11.కేవీ పిజి కాలేజ్ ఫీడర్ పరిధిలోని ఫేయిర్‌ఫైల్డ్ కాలనీ, ఈవివి కాలనీ, పయనీర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీలలో, వివేకానంద ఫీడర్ పరిధిలోని వివేకానందనగర్, నార్సింగి విలేజ్, నార్సింగి హైట్స్, ఖాజాకాలనీ, ఖాస్బా కాలనీలలో కరెంటు సరఫరా ఉండదని తెలిపారు. అలాగే కోకాపేట్ సబ్ స్టేషన్ 11.కేవీ బాబాఖాన్ ఫీడర్ పరిధిలో సాయంత్రం నాలుగున్నర గంటల నుంచి ఐదు గంటల వరకు కోకాపేట్ 250.గజాలు, గోల్డెన్ మైల్, బాబుఖాన్ విల్లాస్, గ్రాండ్ ఇన్‌ఫ్రా టెక్ విల్లాస్, దంతు స్వీట్‌హౌస్ ప్రాంతాలలో కరెంటు నిలిపివే యడం జరుగుతుందన్నారు. ఇబ్రహీంబాగ్ సబ్ స్టేషన్ 11.కేవీం ఉస్మాన్ సాగర్ ఫీడర్ పరిధిలో సాయంత్రం నాలు గు గంటల నుంచి నాలుగున్నర గంటల వరకు రాందే వ్‌గూడ, ఇబ్రహీం భాగ్, నార్సింగి రోడ్, తారామతి బారాదారి మేయిన్ రోడ్డు, 11.కేవీం వాసవి ఫీడర్ పరిధిలో మూడు న్నర గంటల నుంచి నాలుగు గంటల వరకు వైఎస్సార్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, పాషా కాలనీ, అలిజాపూర్, ఇవివి కాలనీ, ఫేర్ ఫైల్డ్ కాలనీ, ఇబ్రహీంబాగ్ ప్రాంతాలలో కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని, ఇందుకు విద్యుత్ వినియోగదారులంతా మాకు సహకరించాలని ఏఈ మణికంత వివరించారు.

## తెలంగాణ చెస్ టోర్నీలో ఏకాగ్ర క్రీడాకారుల ప్రతిభ

### -అకాడమీ చీఫ్ కోచ్ చైతన్య సురేష్



పోటీల్లో గెలుపొందిన చిన్నారులతో కోచ్ చైతన్య సురేష్

**హైదరాబాద్,మే 30,ప్రభాతవార్త:**

తెలంగాణా చెస్ అకాడమీ, ఐక్యూ చెస్ అకాడమీ నిర్వహించిన చెస్ టోర్నమెంట్స్‌లో ఏకాగ్ర చెస్ అకాడమీ క్రీడాకారులు సత్తాచాటి ఛాంపియన్స్‌గా నిలిచారని అకాడమీ చీఫ్ కోచ్ చైతన్య సురేష్ తెలిపారు. శుక్రవారం జూబ్లీహిల్స్ రోడ్ నెం-11లోని ఏకాగ్ర చెస్ అకాడమీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఛాంపియన్ షిప్ టోర్నమెంట్స్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. తెలంగాణా చెస్ అకాడమీ నిర్వహించిన టోర్నమెంట్లో అండర్-9 గర్ల్స్ విభాగంలో అన్య రంగినేని ఛాంపియన్‌గా నిలవగా, యంగెస్ట్ ప్లేయర్‌గా శ్వాన, ఐక్యూ చెస్ అకాడమీ నిర్వహించిన టోర్నమెంట్లో అండర్ 13 బాయ్స్‌లో చరత్ అశ్విన్ ఛాంపియన్ గా నిలిచాడని తెలిపారు. అకాడమీలో సీఈఓ సందీప్ నాయుడు, చీఫ్ కోచ్ చైతన్యల శిక్షణ, ఎత్తుకు పై ఎత్తులను ఎలా వేయాలి, మైండ్ గేమ్ ఎలా ఆడాలని పలు అంశాలపై తీసుకున్న శ్రద్ధతో ఛాంపియన్ గా నిలిచామని, గ్రాండ్ మాస్టర్స్ అవ్వడమే తమ లక్ష్యమని విజేతలు పేర్కొన్నారు. వరల్డ్ నెంబర్ టూగా మా అకాడమీ విద్యార్థిని నిలిచిందని, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మా అకాడమీ క్రీడాకారులు ఛాంపియన్స్ గా నిలవడం సంతోషంగా ఉందని చీఫ్ కోచ్ చైతన్య తెలిపారు.

### ప్రభుత్వ పాఠశాలలో సిసి కెమెరాలు ప్రారంభం


మణికొండ ప్రభుత్వ పాఠశాలలో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డిలు.

**నార్సింగి, మే 29 ప్రభాతవార్త :** మణికొండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పీఎంశ్రీ పతకం కింద 16.సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కో సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానంగా నిఘా పెడుతుందన్నారు. ఎక్కడ సీసీ కెమెరాలు ఉంటాయో అక్కడ పెద్ద ఎత్తున క్రైమ్ రేటు పడిపోయిందని, స్నాచింగ్‌లు, ఇళ్ల తాళాలు పగులగొట్టడం, హత్యలు చేయడం వంటికి తగ్గిపోయాయన్నారు. నేరాలు చేసి సీసీ కెమెరాల నుంచి తప్పించుకునే వెసలుబాటు ఉండదని గ్రహించిన నేరగాళ్లు సీసీ కెమెరాలుంటే ఆ ప్రాంతంలో తమ హస్తవాసిని ప్రదర్శించకుండా పోతారన్నారు. గేటెడ్ కమ్యూనిటీ, అపార్టుమెంట్లు, కాలనీలు, బస్తీలలోని ప్రజలంతా కలిసి తమ ఇళ్ల వద్ద, కాలనీ ప్రధాన కూడలి వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటుండడం శుభ పరిణామం అన్నారు. ఇప్పుడు పిఎంశ్రీ నిధులతో ప్రభుత్వ పాఠశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరత్‌నాయక్, నాయకులు రాఘవరెడ్డి, బుద్దోలు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్‌కు ప్రత్యేక మున్సిపల్ హోదా కల్పించాలని సిఎంకు లేఖ


ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖను రాసిన లష్కర్ జిల్లా సాధన సమితి సభ్యులు

**సికింద్రాబాద్, మే 30 ప్రభాతవార్త:**

సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రత్యేక హోదా కల్పించాల్సింది గా కోరితూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లష్కర్ జిల్లా సాధన సమితి లేఖ రాసింది. ఈ సందర్భంగా అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్, కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ లేఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖను రిజిస్టర్ పోస్ట్‌లో పంపామని తెలిపారు. 1959వరకు ప్రత్యేక కార్పొరేషన్‌గా కొనసాగిన సికింద్రాబాద్‌ను 1960లో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయడం జరిగిందని, అప్పటి నుంచి సికింద్రాబాద్ ప్రాంతంలో వసూలైన నిధులు మరొక ప్రాంతానికి తరలి పోవడం ప్రారంభమైందని తెలిపారు. అనంతరం హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీగా విస్తరించిందన్నారు. ప్రభుత్వం ఎన్ని నిధులు కేటాయించిన కూడా కేవలం అభివృద్ధి చెందుతున్న గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్, హైటెక్ సిటీ ప్రాంతాలకు తరలి వెళుతున్న విషయం సికింద్రాబాద్ ప్రజలను తీవ్ర మనస్థాపనికి గురించేస్తుందన్నారు. జరుతున్న పరిణామాలు చూస్తుంటే రానురాను సికింద్రాబాద్ మరొక పాత నగరంగా మిగిలి పోతుందనే ఆందోళన ఈ ప్రాంత ప్రజాల్లో నెలకొందన్నారు. రోడ్ల విస్తరణ, నూతన ఫ్లైఓవర్‌ల నిర్మాణం, డ్రైనిజీ వ్యవస్థను మెరుగు పరచక పోవడం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లాంటి చర్యలు తీసుకోవడంలోప్రభుత్వం మమ్మలి నిర్లక్ష్యం చేస్తుందనే ఆందోళన సికింద్రాబాద్ ప్రజల్లో నెలకొందన్నారు. 2006వ సంవత్సరంలో సికింద్రాబాద్‌కు 200 సంవత్సరాలు నిండిన సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర్ రెడ్డి ప్రకటించిన 200కోట్ల నిధుల విడుదల కూడా రాజశేఖరరెడ్డి మరణంతో మరుగున పడిందన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరానికి ఎన్ని నిధులు కేటాస్తున్న అవి సికింద్రాబాద్ ప్రజల కు అందడం లేదని, ముఖ్యమంత్రి ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేయడం, శివారు మున్సిపాలిటీలనులో కలపడం లాంటి చర్యలు సికింద్రాబాద్ ప్రజలను మరింత ఆందోళనకు గురిచేస్తోందన్నారు. కబాట్టిముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సికింద్రాబాద్ ప్రజల కోరిక మేరకు సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రత్యేక హోదా కేటాయించి, ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించి సికింద్రాబాద్ ప్రజల కు న్యాయం చేయాలనీ కోరుతున్నట్లు తెలిపారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి

-ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

-ఉద్యమకారుల జెఎసి సెక్రటరీ జనరల్ తుమ్మల ప్రఫూల్ రాంరెడ్డి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నేతలు

**ముషీరాబాద్, మే 30, ప్రభాతవార్త:**

తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ సెక్రటరీ జనరల్ తుమ్మల ప్రఫూల్ రాంరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆయన జేఏసీ నేతలతో కలసి ముషీరాబాద్ తహసీల్దార్ రాణాప్రతాప్ సింగ్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందచేశారు. అనంతరం ప్రఫూల్ రాంరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను విస్మరించిందని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కాంగ్రెస్ కూడా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలుచేసే పరిస్థితి కనిపించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమకారులను ఆదుకోవాలని, ఉద్యమకారులకు ఇచ్చిన వాగ్ధానాలు అమలుచేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించటం లేదని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, జూన్ 2 వరకు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం గురించి ప్రకటన చేయాలని, లేనిపక్షం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర నాయకులు చంద్రన్న ప్రసాద్, మోహన్ బైరాగి, స్వరూప, లలిత, సుచరిత, రవి, హరి, కుమరయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెయింటింగ్, నృత్యం, స్కిట్ పోటీల విజేతల వెల్లడి

**హైదరాబాద్, మే 30 ప్రభాతవార్త**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్లాస్టిక్ కాలుష్యం, భూ కాలుష్యం, నీటి కాలుష్యం, ఇంధన పరిరక్షణ పై మే 21 నుండి మే 23, 2025 వరకు నిర్వహించిన పెయింటింగ్, నృత్యం, స్కిట్ పోటీల విజేతల జాబితాను శుక్రవారం విడుదల చేశారు. కాలుష్యం, పర్యావరణ పరిరక్షణ పై నిర్వహించిన .పెయింటింగ్ పోటీలలో జూనియర్లు, సీనియర్లు విభాగం మొదటి బహుమతిని ఐవిఎస్ సెయింట్ థెరాసాస్ స్కూల్, గ్లోబల్ ఎడ్జ్ స్కూల్, కీస్ హైస్కూల్. హిత కిడ్స్ వరల్డ్ మాంటిస్సోరి స్కూల్ (జిల్లెలగూడ), కెవిఎస్(బేగంపేట), లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్, జిహెచ్ఎంసి(యూసుఫ్‌గూడ), నివేదిత పాఠశాలలకు చెందిన నందిత, ఎ.విశ్వతేజ్ శ్రీ చైతన్యసుచిత్ర. చేతన్.వెజెండ్ల, సావియా, రిషిజ .బి.సేన రెడ్డి జి.కౌషిక్ నాయక్ .కె.జగన్నాథ్‌లు బహుమతులు గెలుచుకున్నారు. సిస్టర్ ఏఆర్ అభిప్రీతి గౌతమ్ మోడల్ స్కూల్, బ్రిటిష్ గ్రామర్ స్కూల్ బి.వింద్య ,ఎస్.దీక్షిత శ్రీ లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ బి..కీర్తనా సెయింట్ థెరాసా బాలికల ఉన్నత పాఠశాల కన్సోలేషన్ బహుమతులు గెలుచుకున్నారు. అదే విధంగా డ్యాన్స్ కాంపిటీషన్ మొదటి బహుమతి ఇటాట్స్ సమ్మర్ క్యాంప్నహిత, ఆషిక, తేజశ్రీ, తేజోమై, ఎ. సత్య సృజన్, ఎ చేతన్ సాయి, టి.అవినాష్, పి అండ్ టి ప్రహర్ష. రెండవ బహుమతి ఈశ్విత శేష సాయి, హిందూ పబ్లిక్ స్కూల్, పూర్విన్, కేంద్రీయ విద్యాలయం. ఎస్.కేష్విన్ రేణుఖ, టయిని టాట్స్, 3వ బహుమతి సెయింట్ పాయిస్ స్కూల్ నిత్య శ్రీ, లౌక్యశ్రీ. స్కిట్ పోటీలలో ప్రథమ బహుమతి జాగృతి అభ్యుదయ సంఘం, జెడ్ పి హెచ్ పాఠశాల( సాహెబ్ నగర్) సిహెచ్. జీవన, రోహిత్ పాఠశాలకు చెందిన ఎస్.అనూష లాయల పాఠశాలకు చెందిన సిద్ధిక్ష, జెడ్ పిహెచ్ఎస్(సాహెబ్ నగర్) ఆర్.చంద్రశేఖర్, మణికంత, రెండవ బహుమతిని చిన్మయ విద్యాలయం కె.సహస్ర, గుడ్‌సమరిటన్ పాఠశాలకు చెందిన సత్య కృష్ణ, కె.గంగాధర్ కృష్ణ, .అమన్ జైత్రిక్ రవీంద్ర భారతి స్కూల్. కె.రుద్రాంశ్ సాయి చిన్మయ విద్యాలయం.మూడవ బహుమతి జట్టు టి..మహాలక్ష్మి జెడ్ పి హెచ్ పాఠశాల ఇంజాపూర్. శారద నాగార్జున పాఠశాల .ఆర్.నిహారిక ఆర్య భట్ట స్కూల్. అక్షిత ఆర్య భట్ట పాఠశాల. అక్షయ్ జెడ్ పి హెచ్ పాఠశాల సాహెబ్ నగర్ గెలుచుకున్నారు. గెలుపొందిన వారికి జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బోర్డు కార్యాలయంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో బహుమతులు అందజేస్తారు.

## రేషన్ సరుకుల పంపిణీకి అన్ని ఏర్పాట్లు : ఎఎస్ఓ మహ్మద్ అస్లాం ఖాన్


సమావేశంలో పాల్గొన్న చార్మినార్ సర్కిల్-3 అసిస్టెంట్ సివిల్ సప్లయి అధికారి మహ్మద్ అస్లాం ఖాన్,సర్కిల్ మూడు రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు పుస్తె శ్రీ కాంత్, సర్కిల్ మూడు రేషన్ డీలర్లు

**చార్మినార్,మే 30 ప్రభాతవార్త** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు జూన్,జూలై.ఆగష్టు మూడు నెలలకు సంబంధించిన రేషన్ సరుకులను చార్మినార్ సర్కిల్ పరిధిలోని రేషన్ కార్డులు ఉన్న లబ్దిదారులకు రేషన్ దుకాణాలు ద్వారా పంపిణీ చేయటానికి అన్ని ఏర్పాట్లు చేశామని చార్మినార్ సర్కిల్-3 అసిస్టెంట్ సివిల్ సప్లయి అధికారి మహ్మద్ అస్లాం ఖాన్ తెలిపారు.కోకాకితట్టిలోని చార్మినార్ సర్కిల్-3 సివిల్ సప్లయి కార్యాలయంలో శుక్రవారం జరిగిన రేషన్ డీలర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్,జూలై,ఆగష్టు మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యం ఒకే సారి పంపిణీ చేస్తున్న సందర్భంగా సర్కిల్ పరిధిలోని రేషన్ డీలర్లు ప్రజలకు ఇబ్బందులు లేకుండ సన్న బియ్యం,సరుకులు పంపిణీ చేయాలని కోరారు.జూన్ నెల ఒకటివ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు ముప్పై రోజుల పాటు రేషన్ డీలర్లు సన్న బియ్యం,గోధువులు పంపిణీ చేయాలని ఆయన తెలిపారు.చార్మినార్ సర్కిల్ మూడు పరిధిలో 94964 తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని,96 రేషన్ షాపులలో మూడు నెలలకు సంబంధించిన రేషన్ సరుకులు పంపిణీ చేయటానికి అన్ని ఏర్పాట్లు చేయటం జరిగిందని ఆయన తెలియజేశారు.పాతబస్తీలోని చార్మినార్,బహదూర్‌పుర,కార్వాన్‌అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన 41,420 మంది కొత్త రేషన్ కార్డులు కోసం ధరఖాస్తులు చేసుకోగా విచారణ జరిపి ఇంత వరకు 3 వేల కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన తెలిపారు.కొత్తగా మంజూరైన రేషన్ కార్డులకు జూన్ నెల నుంచి రేషన్ సరుకులు అందజేస్తున్నామని ఆయన తెలియజేశారు.గ్రేటర్ హైదరాబాద్‌లోని అన్ని సర్కిళ్ల కంటే చార్మినార్ సర్కిల్ మూడు పరిధిలోనే ఎక్కువ రేషన్ కార్డులు ఉన్నాయని ఆయన తెలిపారు.రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్ల నమోదు కోసం 29 వేల మంది దరఖాస్తులు పెట్టుకున్నారని,విచారణ జరిపి 13 వేల మంది కుటుంబ సభ్యుల పేర్లను రేషన్ కార్డులలో నమో దు చేయటం జరిగిందని సర్కిల్ మూడు ఎఎస్ఓ మహ్మద్ అస్లాం ఖాన్ తెలియజేశారు.సర్కిల్ మూడు రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు పుస్తె శ్రీ కాంత్ మాట్లాడుతూ రేషన్ డీలర్లు ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండ రేషన్ సరుకులు పంపిణీ చేయాలని కోరారు.ఈ సమావేశంలో సివిల్ సప్లయి డిప్యూటీ తహసీల్దార్ రజ్వీ,రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## అసలైన హాస్య బ్రహ్మ మునిమాణిక్యం


నివాళులు అర్పిస్తున్న జనార్ధనమూర్తి, త్రినాథరావు తదితరులు

**చిక్కడపల్లి, మే 30 ప్రభాతవార్త:** హాస్యానికి పెద్ద పీట వేసిన తొలితరం రచయితల్లో మునిమాణిక్యం నరసింహారావు మొదటిస్థానంలో నిలుస్తారని వక్తలు అన్నారు. శుక్రవారం ఎందరో మహనుభావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా సామాజిక మత సంస్కరణ ఉద్యమకారుడు మునిమాణిక్యం నరసింహారావు యాదిలో సభ గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళా వి ఎస్ జనార్ధన మూర్తి అధ్యక్షతన జరిగింది.. ఈ సందర్భంగా కళా వి ఎస్ జనార్ధన మూర్తి మాట్లాడుతూ వందేళ్ల క్రితం రాష్ట్రంలో హాస్య బ్రహ్మ ఎవరంటే అందరికీ గుర్తుకు వచ్చే పేరు మునిమాణిక్యం నరసింహారావు పేరే వినిపిస్తోందని అన్నారు. జీవితాన్ని అన్ని కోణాల నుంచి కాచి వడపోసిన మునిమాణిక్యం తన అనుభవాలు, జ్ఞాపకాలన్నిటినీ తన హాస్య నాటికల్లో, హాస్య కథల్లో పాత్రలుగా మార్చేశారని అన్నారు.స్వరకిన్నెర చింతలపూడి త్రినాథ రావు మాట్లాడుతూ మునిమాణిక్యం రచనలన్నీ వ్యవహార భాషలో రాసినందువల్ల జనాభిమానాన్నీ చూరగొన్నాయని అన్నారు. కార్యక్రమంలో గాయని గాయకులు జైహింద్, జ్యోతి, గానసభ పాలకమండలి సభ్యుడు బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
సరూర్ నగర్ సర్కిల్-5
నిట్ నం.03/EE5/SRNR/GHMC/2025-26 తేది: 30.05.2025
పనిపేరు: పని యొక్క (07) నం.ల కొరకు "క్లాస్ పిట్ నిర్వహణ, కమ్యూనిటీ హాల్, వైన్ లింక్ మెష్ మరియు బోర్ వెల్ నిర్వహణ". అంచనా మొత్తం : రూ.75.98 లక్షలు. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ & సమయం : 09.06.2025 మ.3.00గం. అధికారి పేరు, చిరునామా, సెల్ నం: శ్రీ కె.శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సరూర్‌నగర్ సర్కిల్-5, GHMC (M) 9989930602. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ http://www.eprocurement.telangana.gov.in/ వద్ద చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సరూర్‌నగర్ సర్కిల్-5, GHMC.
DIPR.NO.2834-PP/CL/ADVT/1/2025-26 తేది: 30.05.2025

## ఘనంగా వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవ వేడుకలు



దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆలయ చైర్మన్ డాక్టర్ ఉమా రెడ్డి, కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి, చౌకి రవికుమార్ తదితరులు

**మలక్ పేట ,మే 30, ప్రభాతవార్త:** మలక్ పేట్ మున్సిపల్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయం చైర్మన్ డాక్టర్ ఉమా రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఉమా రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్వామివారి కళ్యాణాన్ని జరిపించడం ఆనవాయితి అని వివరించారు. అదే విధంగా భక్తులందరికీ తీర్థప్రసాదలతో పాటు పసుపు కుంకుమ వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ లు రాజన్, మార్తాండ రావు, పోచమ్మ దేవాలయం ట్రస్ట్ ప్రతినిధులు కొవిరెల్లి రాజశేఖర్ రెడ్డి, చౌకి రవికుమార్, కృపాకర్ రెడ్డి, రామకృష్ణ, ఆర్యవైశ్య సంఘం ధర్మకర్త రాజేష్, రజిని, జయంతి, లక్ష్మీదేవి, అరుంధతి, సావిత్రిలు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు నాణ్యతతో నిర్మించండి

### న- మాజీ మేయర్ అమర్ సింగ్



ఫిర్జాదిగూడ శ్రీరామ కాలనీలో సిసి రోడ్లు పర్యవేక్షిస్తున్న మాజీ మేయర్ అమర్ సింగ్ , మాజీ కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ తదితరులు

**మేడిపల్లి ,మే 30 ప్రభాతవార్త ;** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ శ్రీరామ శిగిది కాలనీ లో మాజీ మేయర్ అమర్ సింగ్ , మాజీ కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ తో కలిసి స్థానిక కాలనీ ప్రజల సమక్షంలో నూతన రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాజీ మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ ... నిర్మాణ పనుల నాణ్యతను ప్రత్యేకంగా పరిశీలించి, సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫిర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ , వంగూరి పరమేష్, సబీర్ హుస్సేన్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు .

## ఆహ్లాదన్ని పెంచేందుకు చర్యలు : కొప్పుల



కాలనీ వాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్

**హయత్ నగర్, మే 30 ప్రభాతవార్త:** డివిజన్ పరిధిలోని పార్కుల్లో పచ్చదనాన్ని అభివృద్ధి చేయడం ద్వారా కాలనీ వాసులకు ఆహ్లాదాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నామని మన్సురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి అన్నారు. డివిజన్ పరిధి హయత్ నగర్ ప్రాంతంలోని బాలాజీ నగర్, కె.వి. ఎన్.రెడ్డి కాలనీలకు సమీపంలో నూతనంగా అందుబాటులోకి వచ్చిన పార్కును ఆయన శుక్రవారం కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొమ్మలగుడి ప్రాంతంలోని కాలనీ వాసులకు పార్కు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. పార్క్ చుట్టూ విద్యుత్ దీపాలు ఏర్పాటుతో పాటు హార్వెస్టింగ్ పాయింటు ఏర్పాటు ద్వారా వర్షపు నీరుని వృధా చేయకుండా భూగర్భ జలాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పార్క్ స్థలంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ లో రబ్బర్ ఫ్లోర్ ఏర్పాటుపై సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు మోహన్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి, రంగారెడ్డి, సౌరయ్య, వెంకట రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా వేసవి శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు



చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న రాజశేఖర్‌రెడ్డి

**సైదాబాద్, మే 30 ప్రభాతవార్త:** వేసవి శిబిరాలు చిన్నారుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతాయని జెఎస్ఆర్ బ్యాడ్మింటన్ అకాడమి నిర్వాహకుడు రాజశేఖర్‌రెడ్డి అన్నారు. చంపాపేటలోని అకాడమిలో శుక్రవారం వేసవి శిక్షణ శిబిరం ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాడ్మింటన్, స్విమ్మింగ్ అంశాలలో వివిధ కేటగిరిలలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు నిర్వాహకుడు రాజశేఖర్‌రెడ్డి, కోచ్ అబ్దుల్ కుదూస్‌లు పతకాలు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ అకాడమీలో చిన్నారులకు బ్యాడ్మింటన్, స్విమ్మింగ్‌లో శిక్షణ ఇవ్వడంతో పాటు పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. చిన్నారులకు ఆసక్తి గల అంశంలో ప్రోత్సహిస్తే వారు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, తల్లిదండ్రులు, అకాడమి సిబ్బంది పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో ఫోక్సో కేసు నమోదు

**మల్కాజిగిరి మే30,ప్రభాతవార్త :** మైనర్ బాలికపై ఓ యువకుడు లైంగిక దాడికి ప్రయత్నించిన సంఘటన పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది . ఓల్డ్ మల్కాజిగిరి ప్రాంతంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో అశోక్ 19 అనే యువకుడు లైంగిక దాడికి ప్రయత్నించాడని బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి ఈనెల మే నెల 29వ తేదీన మధ్యాహ్నం ఒళ్ళు మల్కాజిగిరిలోనే బాలిక ఇంట్లో ఎవరు లేని సమయం చూసుకొని బాలికపై లైంగిక దాడికి ప్రయత్నించడం జరిగిందన్నారు బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదు చేసింట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు నిందితుడిని త్వరలోనే పట్టుకుంటామని ఆయన తెలిపారు

# మలక్‌పేట్‌లో రోడ్లపై పొంగి ప్రవహించిన మురుగునీరు

### -ట్రాఫిక్ జామ్‌తో నిలిచిపోయిన వాహనాలు





మలక్ పేట నల్గొండ చౌరస్తా వెంబడి నిలిచిపోయిన వాహనాలు

**మలక్ పేట,మే 30, ప్రభాతవార్త:** మలక్ పేట నల్గొండ చౌరస్తా వెంబడి రోడ్లపై ము రుగు నీరు ప్రవహించడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది . మలక్ పేట్ రైల్వే స్టేషన్ నుంచి నల్గొండ చౌరస్తా వెంబడి వెళ్లే ప్రాంతంలో మురుగునీరు రోడ్లపై పొంగి ప్రవహించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మలక్ పేట, చాదర్ ఘాట్, అజంపుర తదితర ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో వాహనాల రాకపోకలు నత్త నడకగా సాగడంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. జాతీయ రహదారి వెంబడి మలక్ పేట ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో వాహనదారులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. మలక్ పేట ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించారు. అదేవిధంగా సంబంధిత అధికారులు అప్రమత్తమై తగిన చర్యలు చేపట్టారు.

# రూ.కోటి 47లక్షలతో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**ఉప్పల్, మే 30 ప్రభాతవార్త :** హబ్సిగూడ డివిజన్ పరిధిలోని మధురానగర్, బృందావన్ కాలనీలో రూ.కోటి 47లక్షలతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ కక్కిరేణి చేతన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధిలో భాగంగా పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. దశలవారిగా అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్పొరేటర్ కక్కిరేణి చేతన మాట్లాడుతూ హబ్సిగూడ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులు దశలవారిగా పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇ సాయికిరణ్, బిఆర్ఎస్ సీనియర్ నేతలు డా.చారి, సోమిరెడ్డి, కాలేరు జైనవీన్, రాణిరెడ్డి, బిజెపి డివిజన్ కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, బండి పద్మ, రంగ రవి, హేమంత్ మూలే, శాంతికుమార్,సాదినేని గీత, ప్రవంతి, జిల్లా శ్రీనివాస్, కొత్తపల్లి శ్రీనివాస్, హరిబాబు, గాదె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



హబ్సిగూడలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ చేతన తదితరులు

## మిస్ తెలుగు యూఎస్‌ఏ- 2025 అందాల పోటీల్లో సత్తా చాటిన ఏఎస్ రావు నగర్ అమ్మాయి

### -అమెరికాలో అవార్డులు అందుకుంటున్న కొత్తపల్లి చూర్ణిక ప్రియా రాంబాబు
### -చూర్ణిక ప్రియా కొత్తపల్లికి అభినందనలు వెల్లువ



రెండు కిరీటాలను సొంతం చేసుకున్న చూర్ణిక ప్రియా కొత్తపల్లి

**కుషాయిగూడ, మే 30, ప్రభాతవార్త :** మిస్ తెలుగు యూఎస్ఏ- 2025 అందాల పోటీలలో ఏఎస్ రావు నగర్ భవాని నగర్ కాలనీకి చెందిన చూర్ణిక ప్రియా కొత్తపల్లి సత్తా చాటింది. మిస్ తెలుగు యూఎస్ఏ-2025 టైటిల్లో ద్వితీయ స్థానంలో నిలిచింది. అలాగే పీపుల్స్ ఛాయిస్ అవార్డును గెలుచుకుంది. రెండు కిరీటాలను సొంతం చేసుకున్న చూర్ణిక ప్రియా కొత్తపల్లి. సోమవారం అమెరికాలో అట్టహాసంగా నిర్వహించిన వేడుకల్లో నిర్వాహకులు అవార్డులను అందజేసి అభినందించారు. గత ఐదు నెలలుగా జరుగుతున్న మిస్ తెలుగు యూఎస్ఏ అందాల పోటీల్లో సుమారు 5000 మంది ముద్దుగుమ్మలు పాల్గొన్నారు. వివిధ దశల్లో జరిగిన పోటీల్లో చూర్ణిక ప్రియ కొత్తపల్లి విజయం సాధిస్తూ ఫైనల్లో 20 మంది బృందం జాబితాలోకి అర్హత సాధించింది. ఐదు దశల్లో జరిగిన ఫైనల్స్లో మిస్ తెలుగు యూఎస్ఏ టైటిల్ రన్నర్ అప్ గా , పీపుల్స్ ఛాయిస్ విభాగంలో 7200 పైగా ఓట్లను సాధించి 1300 ఓట్ల మెజార్టీతో అవార్డును సొంతం చేసుకుంది. 2024లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ లో గీతం యూనివర్సిటీ నుంచి బీటెక్ పూర్తి చేసిన చూర్ణిక ప్రియా కొత్తపల్లి ప్రస్తుతం యు ఎస్ ఏ లోని యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ ఫ్లోరిడా లో కంప్యూటర్ సైన్స్ లో ఎమ్మెస్ చేస్తుంది. ప్రముఖ బిల్డర్ కొత్తపల్లి రాంబాబు వనజ దంపతుల రెండో సంతానమైన చూర్ణిక ప్రియా కొత్తపల్లి పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జన్మించింది. ఆర్కిటెక్చర్ గా , బిల్డర్ గా హైదరాబాద్ ఏఎస్ రావు నగర్ డివిజన్ భవాని నగర్ లో స్థిరపడిన కొత్తపల్లి రాంబాబు తన కూతురు చూర్ణిక ప్రియా కొత్తపల్లికి హైదరాబాదులోనే విద్యాభ్యాసాలను నేర్పించారు. చిన్నప్పటి నుంచి ఆటపాటల్లో, చదువులో ముందంజలో ఉండే చూర్ణిక భరతనాట్యంలో తనదైన ముద్ర వేసుకున్నారు. ఇప్పుడు మిస్ తెలుగు యూఎస్ఏ అందాల పోటీలో రెండో స్థానంలో నిలిచి తనలో ఉన్న ప్రతిభను చాటుకుంది. ఇక అందాల పోటీలో... రెండో స్థానంలో గెలుపొందిన చూర్ణిక ప్రియా కొత్తపల్లికి, ఆమె కుటుంబ సభ్యులకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి బంధుమిత్రులు పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేస్తున్నారు.

**చూర్ణిక విజయం సంతోషంగా ఉంది: కొత్తపల్లి రాంబాబు**

తన కూతురు చూర్ణిక ప్రియ కొత్తపల్లి మిస్ తెలుగు యూఎస్ఏ 2025 టైటిల్లో రెండవ స్థానం, పీపుల్స్ ఛాయిస్ లో అవార్డు గెలుచుకోవడం తమ కుటుంబ సభ్యులకు ఎంతో సంతోషంగా ఉందని చూర్ణిక తండ్రి కొత్తపల్లి రాంబాబు పేర్కొన్నారు. తన కూతురి విజయంలో కృషి, ప్రతిభ, ధైర్యంతో పాటు రెండు రాష్ట్రాల అభిమానుల మద్దతు ఎంతో ఉందని తెలిపారు. పీపుల్స్ ఛాయిస్ లో తన కూతురికి ఓటు తో మద్దతు తెలిపిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# బిజెపి ఆధ్వర్యంలో బాలాపూర్ మండలంలో తిరంగా యాత్ర

### -బడంగ్‌పేట్ నుండి బాలాపూర్ చౌరస్తా వరకు సాగిన యాత్ర
### -హాజరైన ఎంపిలు డాక్టర్ లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలు




తిరంగా యాత్రకు హాజరైన రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, చేవెళ్ల ఎంపి కొండా విశ్వేర్‌రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షుడు రాజ్‌భూపాల్‌గౌడ్, అందెల శ్రీరాములు యాదవ్ తదితరులు

**సరూర్‌నగర్, మే 30 ప్రభాతవార్త:** కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రదాడికి ప్రతీకారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్ పేరిట చేసిన యుద్ధంలో వీరోచితంగా పోరాడిన భారత దేశ సైనికులకు మద్దతుగా వారి గౌరవార్థం మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండలంలో బిజెపి తిరంగా యాత్రను నిర్వహించింది. ఈ సందర్భంగా బడంగ్‌పేట్ కాకతీయ స్కూల్ చిట్టెంబాయి చౌరస్తా నుండి ప్రారంభమైన తిరంగా యాత్ర మీర్‌పేట్ లెనిన్‌నగర్ ప్రధాన రహదారి గుండా బాలాపూర్ చౌరస్తా వరకు సాగింది. భారత దేశ పతాకాలు చేపట్టిన బిజెపి నేతలు, కార్యకర్తల కోలాహలం మధ్య తిరంగా యాత్ర అట్టహాసంగా సాగింది. ఈ ర్యాలీకి రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజ్‌భూపాల్‌గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్, జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, సింగిల్ విండో మాజీ ఛైర్మన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలన్ శంకర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ యెల్మేటి దేవేందర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. బాలాపూర్ చౌరస్తా తిరంగా యాత్ర చేరుకున్న అనంతరం ఎంపిలు లక్ష్మణ్, విశ్వేశ్వర్‌రెడ్డిలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కదారి జంగయ్య, గుర్రం మల్లారెడ్డి, నడికుడ యాదగిరి, చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, మద్ది రాజశేఖర్‌రెడ్డి, తోట శ్రీధర్‌రెడ్డి, రామిడి శూరకర్ణారెడ్డి, పసునూరి బిక్షపతిచారి, తులసి ముఖేష్ ముదిరాజ్, కోదూరు సోమేశ్వర్, సూల ప్రభాకర్, గాజుల మధు, రాత్లావత్ నీలా రవినాయక్, ఇంద్రావత్ రవినాయక్, జిల్లెల ప్రభాకర్‌రెడ్డి, తుమ్మల రమేష్ ముదిరాజ్, ఆవుల సత్తయ్య, రామకృష్ణారెడ్డి, వీరకర్ణారెడ్డి, కాసోజు అర్పిత రాధాకృష్ణ, పాలమూరి రాజు ముదిరాజ్, ద్యాసాని తిరుపతిరెడ్డిలతో పాటు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వంద రోజుల కార్యాచరణ ప్రణాళికపై అవగాహన సదస్సు



అంశాలను వివరిస్తున్న బడంగ్‌పేట్ కమీషనర్ సరస్వతి

**సరూర్‌నగర్, మే 30 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వంద రోజుల కార్యాచరణ ప్రణాళికపై కార్పొరేషన్‌కు సంబంధించిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. సిడిఎంఎ ఉత్తర్వుల మేరకు కమీషనర్ పి.సరస్వతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సానిటేషన్, నాలాల క్లీనింగ్, ఇంకుడు గుంతలు, గతుకుల రోడ్లు, పాడైన రహదారులకు మరమ్మతులు, పిచ్చి చెట్ల తొలగింపు, శిథిలావస్థలో ఉన్న భవనాల గుర్తింపు, అసెస్‌మెంట్, మంచి నీటి ట్యాంకుల శుభ్రం, దోమల నివారణ కోసం ఫాగింగ్, తడి, పొడి చెత్తల సేకరణ, పొదుపు సంఘాలకు రుణాలు, ప్రభుత్వ భవనాలైన స్కూల్ బిల్డింగ్‌లు, అంగన్‌వాడిలు, కమ్యూనిటీ హాళ్ళలలో పారిశుధ్యం, తాగు నీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ శ్యామ్‌సుందర్, డిఇఇ వెంకన్న, ఇఇ డి.మౌనిక, మేనేజర్ బొమ్మ నాగేశ్వరరావు, ఆర్ఓ వేణుగోపాల్‌రెడ్డి, సానిటేషన్ ఇన్స్‌పెక్టర్ వంకాయల యాదగిరిలతో పాటు వార్డు అధికారులు, వర్క్ ఇన్స్‌పెక్టర్లు, సూపర్‌వైజర్లు, బిల్ కలెక్టర్లు, ఎలక్ట్రీషియన్లు, వాటర్‌మెన్‌లు, పారిశుధ్య విభాగం సిబ్బంది, జవాన్లు పాల్గొన్నారు.

## రామంతాపూర్ శివాలయం భూమి లీజుకు వేలం

**రామంతాపూర్, మే 30 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లో దేవాదాయశాఖ ఆధీనంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి చెందిన సర్వేనెం.91/1, 91/2లో గత 27 గుంటల భూమి మరియు సర్వేనెం. 216/1, 216/2లో గల 800 గజాల భూమిని మూడు సంవత్సరాల కాల పరిమితికి లీజుకు ఇవ్వడా నికి జూన్ 11న ఆలయం ప్రాంగణంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.సురేందర్ తెలిపారు. ఆసక్తి గల వారు ఆలయం ప్రాంగణంలోని కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఇతర వివరాలకు 98489 66212 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.



ఐటి, భారీ పరిశ్రమల శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబును కలిసి సన్మానించిన మీర్‌పేట్ కార్పొరేషన్‌కు చెందిన టిపిసిసి ప్రచార కమిటీ సభ్యుడు సామిడి గోపాల్‌రెడ్డి (సరూర్‌నగర్, ప్రభాతవార్త)

## శ్రీనగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి



కాలనీ వాసులతో మాట్లాడుతున్న ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి

**ఎల్‌బినగర్, మే 30 ప్రభాతవార్త:** గడ్డిఅన్నారం కార్యక్రమంలో భాగంగా గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి శుక్రవారం జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందితో కలిసి శ్రీనగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శ్రీనగర్ కాలనీలోని రోడ్లపై చెత్త పేరుకుపోవడం వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాలనీలోని ప్రజలు పలు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తున్నారన్నారు. సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు శానిటేషన్ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఇకపై కాలనీలో ఎలాంటి పరిశుభ్రతా సమస్యలు ఎదురవకుండా శానిటేషన్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని, ఎప్పటికప్పుడు పరిశుభ్రతా పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ వాసులు బ్రహ్మాచారి, వెంకటేష్, కల్పన, ఆనంద్, సాయి, బీజేపీ డివిజన్ అధ్యక్షులు దాసరి జయ ప్రకాష్, బీజేపీ సీనియర్ నాయకులు ఏనుగు శ్రీధర్ రెడ్డి, సతీష్, గిరీష్, టీంకు, ఎస్ఎఫ్ఏ పండు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్లకు అండగా నిలుస్తాం



చంద్రశేఖర్ రెడ్డిని సన్మానిస్తున్న కాలనీవాసులు

**ఎల్‌బినగర్, మే 30 ప్రభాతవార్త:** చైతన్యపురి డివిజన్ ద్వారకాపురం సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ సమావేశానికి చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజెన్ సభ్యులకు ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. తమ నుంచి ఎటువంటి సహకారం కావాలన్నా సీనియర్ సిటిజెన్ సభ్యులకు తాము అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. సీనియర్ సిటిజనులకు సహకారం అందిస్తున్న సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డిని వారు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, పానకాలరావు, విశ్వనాథ్, రంగాచారీ, కల్లాధర్ రావు, బిఆర్ఎస్ నాయకులు రామ కృష్ణ, జలంధర్, నరేష్, సాయి, నవీన్, సింహాద్రి, డేవిడ్, చింటు, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## అంజన్ కుమార్ నాయకత్వంలో కాంగ్రెస్ బలోపేతం : ఉప్పల



అంజన్‌కుమార్‌యాదవ్‌ను సన్మానిస్తున్న శ్రీనివాసుగుప్తా

**ఎల్‌బినగర్, మే 30 ప్రభాతవార్త:** టీపీసీసీ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ అంజన్ కుమార్‌యాదవ్‌ను నాగోల్ లోని టీపీసీసీ ప్రచార కమిటీ కోకన్వీనర్, పర్యాటకశాఖ అభివృద్ధి మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా నివాసంలో శుక్రవారం శాలువాతో సత్కరించి, వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేసి అభినందనలు తెలియజేశారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం : బన్నాల గీత



లబ్దిదారులకు సిఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

**ఉప్పల్, మే 30 ప్రభాతవార్త :** సిఎం సహాయనిధి పేదలకు వరంలాంటిదని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం చిలుకానగర్ డివిజన్‌కు చెందిన శంకరయ్యకు సిఎం సహాయనిధి కింద మంజూరైన చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణానికి రూ.90లక్షల నిధులు : ఎం.పరమేశ్వర్‌రెడ్డి



కాలనీ నేతలకు నిధుల మంజూరు పత్రాలు అందజేస్తున్న కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, మే 30 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్ పరిధిలోని ఉప్పల్ హిల్స్, సాయికాలనీ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి రూ.90లక్షల నిధులు మంజూరు అయినట్లు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం డివిజన్ పరిధిలోని కాలనీ సంఘం నేతలకు నిధుల మంజూరు పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి చొరవతో కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. దశలవారిగా అన్ని కాలనీలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంఘం నేతలు దుర్గం నవీన్‌యాదవ్, పి.రామచంద్రం, గోవింద్, మహేందర్, అనిత, సుధాకర్, టి.విజయ్‌సింగ్, సత్యనారాయణచారి, అక్కురవి, నాగరాజు, శ్రీనివాస్, వెంకటేష్, చందు,విమల్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి: ఆకుల శ్రీవాణి



అధికారులతో కలిసి పాదయాత్ర చేస్తున్న శ్రీవాణి

**హుడాకాంప్లెక్, మే 30, ప్రభాతవార్త:** డివిజన్‌లో నెలకొన్న సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తానని సరూర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ అకుల శ్రీవాణి పేర్కొన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని సాయి కృష్ణా నగర్‌లో వివిధ విభాగాల అధికారులతో కలసి పాదయాత్ర నిర్వచించారు. ఈ సందర్భగా కాలనీలో నెలకొన్న స మస్యలను స్వయంగా తెలిసికొని త్వర గ పరిష్కరించాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుజాత, శానిటేషన్ డి ఇ. చందన, జలమండలి డీ జి ఎం సన్యాసి రావు, ఇంజనీరింగ్ ఏ ఇ ప్రశాంతి జీ ఎచ్ ఎం సి ఎలక్ట్రిసిటీ అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.